## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:319 | శనివారం జూన్ 21 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## బనకచర్లపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధం: రేవంత్‌రెడ్డి



**బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

దిల్లీ: బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. "ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. 2లో

## ప్రజాసేవ చేయకపోతే ప్రశాంతంగా పడుకోలేను: మోదీ

- ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి దిశగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



వివరాలు 2 లో..

## సినిమాలో చెప్పే డైలాగ్‌లు

### థియేటర్ వరకే బాగుంటాయి: పవన్ కల్యాణ్



**అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.** 2 లో

## యోగాతో గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు





విశాఖపట్నం: ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గిన్నిస్ రికార్డు సృష్టించేలా 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు చేసిన 25వేల మంది గిరిజన విద్యార్థులను మంత్రి లోకేశ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఒక్క పిలుపుతో ప్రపంచం మొత్తం మనవైపు చూసే విధంగా చేసినందుకు అల్లూరి జిల్లా విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు. ఈరోజు మనందరం గర్వపడాల్సిన రోజు. యావత్ భారతదేశం కాదు.. ప్రపంచం మొత్తం విశాఖవైపు చూసిన రోజు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గిరిజన బిడ్డలు చరిత్ర సృష్టించారు. 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం గిన్నిస్ రికార్డుగా శనివారం ప్రకటిస్తారు. 2లో..

## కేసీఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీశ్

- నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్
- జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు
- భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్



బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. 2లో

## విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని : మంత్రి సీతక్క

- గిరిజనులను చెట్లకు కట్టేసి కొట్టించిన చరిత్ర బీఆర్ఎస్ ది
- రాహుల్ గాంధీది స్వాతంత్ర్యం కోసం పోరాడిన కుటుంబం
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

## పరస్పర అవగాహనతో కాంగ్రెస్, భారాస ముందుకెళుతున్నాయి: కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

## వాటికి పెట్టే ఖర్చుతో

### మరో 14 ప్రాజెక్టులు పూర్తి చేయొచ్చు: ఎమ్మెల్యే కూనంనేని

- కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు.



హైదరాబాద్: మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి.. వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. 2లో

# సంపాదకీయం

## విషం.. విషాదం.. గుణపాఠం

పాకిస్థాన్ నుంచి ఏం నేర్చుకోగలం? ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రశ్నే అసంబద్ధంగా అనిపిస్తుంది! పహల్గాం దారుణం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ వ్యతిరేక ఉద్వేగాల్లో ఊగిపోవటమే ఎక్కువ కనపడుతోంది. ఉద్వేగాల్లో ఊగిపోతున్నప్పుడు తార్కిక ఆలోచన మందగిస్తుంది. గతం%-%వర్తమానం మధ్య సంబంధాలను పట్టించుకోలేం. దీర్ఘకాలిక దృష్టితో వ్యవహారాలను చూడలేం. నిలకడగా విషయాల లోతుల్లోకి వెళ్లలేం. ఇవన్నీ అవగాహనకు అడ్డంకులుగా నిలిచే మాట నిజమే! ఈ లోటుపాట్లు ఉన్నా ఉద్వేగభరిత వాతావరణం వాస్తవాల తీరంవైపు వెళ్లేందుకూ కొంత తోడ్పడుతుంది. దేశాల చరిత్రల నుంచి గుణపాఠాలు నేర్చుకునేలా చేస్తుంది. నియంతృత్వ రాజ్యం కిరాతకాల నుంచీ మతతత్వ ఉన్మాదాల నుంచీ, మైనారిటీల దారుణ అణచివేతల నుంచీ దూరంగా ఉందామనుకుంటే పాకిస్థాన్ నుంచి మనం నేర్చుకునేది చాలానే ఉంటుంది. మతం ఏదైనా కావచ్చు. దాన్ని రాజకీయ ప్రయోజనాలకూ, ప్రభుత్వ విధానాలకూ ఆధారం చేసుకుంటే జరిగే నష్టం భారీగా ఉంటుంది. మెజారిటీ మతోన్మాదంతో పౌరహక్కులు హరించుకుపోతాయి. మతంలో మంచిచెడులు ఉన్నాయని చెప్పటమే జాతి వ్యతిరేకత అయిపోతుంది. మతాన్ని వ్యతిరేకించటం దేశద్రోహంగా మారిపోతుంది. లౌకిక వాదం విదేశీ సిద్ధాంతంగా ముద్రపడుతుంది. పాశ్చాత్య వైపరీత్యంగా సామ్యవాద దృక్పథంపై వ్యతిరేక ప్రచారం జరుగుతుంది. స్వేచ్ఛా ఆలోచనలకూ, ప్రయోగాలకూ సంకెళ్లు పడతాయి. మొత్తంగా దేశమే ఆలోచనలపరంగా అధోగతి వైపుగా అడుగులు వేస్తుంది. మానవ మేధే సంకుచితమై పోతుంది. ఈ విపరిణామాలన్నిటికీ పాకిస్థాన్ ఎలా రంగస్థలంగా మారిపోయిందో వివరిస్తూ ఆ దేశానికే చెందిన ప్రముఖ పరిశోధకురాలు ఫరానాజ్ ఇస్పాహానీ అద్భుతమైన పుస్తకం రాశారు. పాకిస్థాన్ అంటే పవిత్రభూమి అనే అర్థమూ ఉంది. అట్లాంటి పవిత్రభూమిని మరింత పవిత్రంగా మారుస్తామనే లక్ష్యంతో మతతత్వవాదులు ఒడికట్టిన దారుణాలను 'ప్యూరిఫయింగ్ ద ల్యాండ్ ఆఫ్ ద ప్యూర్'లో లోతుగా విశ్లేషించారు. అమెరికాలోనూ నివసించి ఆ తర్వాత పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరపున ఒక దఫా నేషనల్ అసెంబ్లీకీ ఫరానాజ్ ఎన్నికయ్యారు. అయినా తాను ఒకనాడు ప్రాతినిధ్యం వహించిన పార్టీ తప్పిదాలనూ, వైఫల్యాలనూ, పరిమితులనూ నిశితంగా విమర్శించారు. ఇస్లామిక్ తీవ్రవాదానికి అల్పసంఖ్యాక వర్గాలు.. పాక్‌లోలాగా భారీగా బలి అవ్వటం ఎక్కడా జరగలేదు.

1947 నాటి భారత నాయకత్వం పాకిస్థాన్ ఒక రాజ్యంగా మనుగడ సాగిస్తుందని భావించలేదు. ఎప్పటికైనా అది భారత్‌లో మళ్లీ కలవక తప్పదనే ప్రకటనలు అప్పుడు చాలా వెలువడ్డాయి. వాటికి భిన్నంగా పాకిస్థాన్ ఇప్పటికీ ఒక రాజ్యంగా కొనసాగుతూ ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్యయుగంలో ఆధునిక విలువలపరంగా పాకిస్థాన్ విఫల దేశంగానే మిగిలిపోయింది. ఆధిపత్య వర్గాలు మతాన్ని ఆయుధంగా చేసుకుని అధికారాన్ని నిలుపుకొనే ప్రయత్నాల్లో ఆలోచనలూ, ప్రవర్తనలూ ఎంతటి విషతుల్యంగా మారిపోతాయనటానికి పాకిస్థాన్‌ను ఉదాహరణగా చెప్పుకొన్నా ఆ ప్రమాదం భారత్‌కు పూర్తిగా లేదనీ భరోసా ఇచ్చుకోలేం. మతంకోణంతో ఆలోచించటం ఇటీవల కాలంలో పెరిగిపోతోందని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పాఠశాలలూ, కళాశాలల బోధనల్లో ఏకపక్ష చరిత్రలూ, వక్రీకరణలూ పెరిగిపోతున్నాయి. హిందూ%-%ముస్లిం సంస్కృతులూ పరస్పర విరుద్ధమైనవేనంటూ వ్యాఖ్యానాలూ, రెండిటి మధ్యా వెయ్యేళ్లకు పైగా సంఘర్షణలూ సాగుతున్నాయంటూ సూత్రీకరణలూ వెల్లువెత్తుతున్నాయి. హిందూ సంస్కృతికి అందరూ లోబడి మసలాలనే వాదనలూ బలపడుతున్నాయి. మతాలు మనుషులకు కొత్తకాదు. భిన్న దేవతారాధనలూ కొత్తకాదు. ఒక మత ఆధిపత్యానికి పెద్దపీట వేసే మతతత్వాలు మాత్రం కొత్తవైనవి. రాజకీయాలు, అధికార తాపత్రయాలు లేకుండా మతతత్వాలు ఊపిరిపోసుకోలేవు. అవి లేనిదే వాటిని ఆచరణలో పెట్టే శక్తులు వ్యవస్థీకృతంగా వ్యవహరించలేవు. 1949లో ప్రకటించిన రాజ్యాంగ లక్ష్యాల తీర్మానంతోనే పాకిస్థాన్‌లో మతతత్వ రాజకీయాలకు పునాది పడింది. ఇస్లామిక్ రాజ్యాన్ని ఏర్పాటుచేయటమే రాజ్యాంగ రచన లక్ష్యంగా ఆ తీర్మానం పేర్కొంది. దాన్ని పాక్ రాజ్యాంగ సభ ఆమోదించింది. పాకిస్థాన్ ఏర్పాటుకు కీలక సూత్రధారి అయిన జిన్నా అప్పటికే మరణించారు. జిన్నా బతికి ఉంటే దాన్ని ఆమోదించేవారా? వ్యతిరేకించేవారా? అన్న విషయంపై ఇప్పటికీ ఏకాభిప్రాయం లేదు. హిందువులూ ముస్లింలూ రెండు విభిన్న జాతులకు చెందుతారనే సిద్ధాంత ప్రచారంతో పాకిస్థాన్ ఏర్పాటు కోసం జిన్నా రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టటం తీవ్ర మత విభజనపరమైన ఆలోచనలకు దారితీసింది. అందులో సందేహం లేదు. కానీ ప్రత్యేక దేశంగా పాకిస్థాన్ ఏర్పాటు ఖాయమని తేలిపోయిన తర్వాత జిన్నా ద్విజాతి సిద్ధాంతం గురించి మాట్లాడలేదు. పాకిస్థాన్ రాజ్యాంగ సభలో 1947 ఆగస్టు 11న చేసిన ఉపన్యాసంలో మతానికి, రాజ్యానికి సంబంధంలేదని స్పష్టంగా వ్యాఖ్యానించారు. కుల, మత, జాతుల ఆధారంగా పాక్ ప్రభుత్వ వ్యవహారాలు ఉండవనీ ప్రతి పౌరుడికీ తాననుకున్న రీతిలో గుడికి, మసీదుకు, చర్చికి వెళ్లే స్వేచ్ఛ ఉందనీ చెప్పారు.

నవీన పాకిస్థాన్‌లో హిందువు హిందువుగా ఉండడనీ, ముస్లిం ముస్లింగా ఉండడనీ, క్రిస్టియన్ క్రిస్టియన్‌గా ఉండడనీ, ప్రతి వ్యక్తీ పౌరుడుగా మాత్రమే గుర్తింపు పొందుతాడనీ మతం వ్యక్తిగత విశ్వాసానికి మాత్రమే పరిమితమవుతుందనీ ఘనంగా చెప్పారు. అందుకు అనుగుణంగా గవర్నరు జనరల్‌గా ఉండగా కొన్ని నిర్ణయాలూ తీసుకున్నారు. హిందువైన జోగేంద్రనాథ్ మండల్‌ను న్యాయశాఖ మంత్రిగా నియమించారు. అహ్మదీయ శాఖకు చెందిన జఫరుల్లా ఖాన్‌కు తొలి విదేశాంగ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. మతరాజ్యం గురించి మాట్లాడటాన్నీ గర్హించారు. అలాగే పదవుల్లో మైనారిటీ షియాలకూ సముచిత ప్రాధాన్యం ఇచ్చారు. చాలామంది అనుకున్నట్లుగా జిన్నా ఇస్లాంలోని ప్రధాన సున్నీ శాఖకు చెందినవారు కాదు. ఆయన షియా ముస్లిం. విషాదం ఏమిటంటే తర్వాతి కాలంలో షియాల ఊచకోత పాక్‌లో సర్వసాధారణమైంది. అలాగే అహ్మదీయులను ముస్లింలుగా పరిగణించకూడదంటూ రాజ్యాంగ సవరణనే తీసుకొచ్చారు. మతతత్వ ఆలోచనలు అధికారాన్ని సాధించటానికీ, నిలబెట్టుకోటానికీ అవసరమైనప్పుడు చరిత్ర వక్రీకరణ సర్వసాధారణంగా జరుగుతుంది. జిన్నా రాజ్యాంగసభలో చేసిన ఆ ఉపన్యాసాన్ని పలు విధాలుగా తొక్కిపట్టి, సాధారణ ప్రజలకు దాన్ని చేరకుండా చేయటమే ఇందుకు నిదర్శనం. పాక్ తొలి ప్రధాని లియాఖత్ అలీ ఖాన్ దానికి పూనుకున్నారు. ద్విజాతి సిద్ధాంతాన్ని తిరస్కరించేలా జిన్నా ప్రసంగం ఉండటం పాకిస్థాన్ మనుగడకే ప్రమాదంగా పరిగణించారు. అందుకే దానికి పూర్తి విరుద్ధంగా రాజ్యాంగ లక్ష్యాల తీర్మానాన్ని రూపొందించారు. పవిత్ర ఖురాన్‌లోని బోధనలకు అనుగుణంగా వ్యక్తిగత, సామాజిక జీవితాన్ని తీర్చిదిద్దుకునేలా ముస్లింలకు తోడ్పటమే రాజ్యాంగ లక్ష్యమని పేర్కొన్నారు. రాజ్యాన్ని ఇస్లామిక్ పరిభాషలో నిర్వచించటంతోనే తర్వాతి కాలంలో మతపరమైన చట్టాలకు అడుగులు పడ్డాయి. మతాల వారీగా ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పరచారు. అన్ని మతాలకు చెందిన పౌరులు ఉమ్మడి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం లేకుండా చేశారు. రాజ్యాంగ లక్ష్యాల తీర్మానం ఆమోదం పొందిన వెంటనే ముస్లిం మతగురువులు రంగంలోకి దిగి 22 సూత్రాల ప్రణాళికను ప్రకటించి షరియా చట్టాన్ని అమలుపరచటమే ప్రభుత్వ ధ్యేయం కావాలని డిమాండు చేశారు. ముస్లిం పురుషుడు మాత్రమే దేశాధినేత కావాలని స్పష్టం చేశారు.

ముస్లింలతో సమానంగా ముస్లిమేతరులకు హక్కులు ఉండకూడదనీ వాదించారు. మతగురువుల డిమాండ్లలో చాలా వాటిని ఆమోదిస్తూ 1956లో రాజ్యాంగాన్ని తయారుచేయటంతోనే పాక్ గతితప్పింది ముస్లిమేతరులను రాజ్యాధినేతగా అర్హత లేకుండా నిబంధనను పొందుపరచారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్థాన్‌గా దేశాన్ని పేర్కొన్నారు. తర్వాతి కాలంలో రాజ్యాంగాలను రద్దు చేయటం, పునరుద్ధరించటం చేసినా అంతకంతకూ మతతత్వ ప్రకరణలను పెంచారే కానీ తగ్గించలేదు. జియా ఉల్ హక్ కాలంలో రాజ్యాంగం, చట్టాలు పూర్తిగా మతతత్వంతో నిండిపోయాయి. ఎన్నికల ద్వారా ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడినా వాటిని తొలగించలేక పోయారు. దైవదూషణ చట్టాలతో లక్షలాది మందిని ఖైదుచేశారు. మైనారిటీ వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఎంతటి బీభత్సాన్ని, ఎంతటి మానవహక్కుల హననానికి పాల్పడ్డారో ఫరానాజ్ తన పుస్తకంలో కళ్లకు కట్టినట్లు వర్ణించారు. ప్రభుత్వాల వెన్నుదన్నుతో, ప్రధాన పార్టీల పూనకాలతో మతతత్వం పేట్రేగితే మాటలో, చేతలో, చేతనలో ఎంత అమానవీయతా ఎంత క్రూరత్వమూ ప్రబలిపోతుందో వర్ణించలేం. దేశ విభజన నాటికి ఉమ్మడి పాకిస్థాన్‌లో 23 శాతం ముస్లిమేతరులు ఉండేవారు. ఇప్పటి పాకిస్థాన్‌లో వాళ్ల సంఖ్య 3 శాతానికి పడిపోయింది. ముస్లిమేతరుల్లో ప్రధానంగా హిందువులు ఒకనాటి తూర్పు పాకిస్థాన్‌లో (బంగ్లాదేశ్) అధికంగా (20శాతం) ఉండేవారు.

# కెసిఆర్‌ను విలన్ చేయే యత్నంలో హరీష్

మొదటి పేజీ తరువాయి

జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## పరస్పర అవగాహనతో కాంగ్రెస్, భారాస ముందుకెళ్తున్నాయి: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్, భారాస పార్టీలు పరస్పర అవగాహనతో ముందుకెళు _న్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస పాలనలో జరిగిన అవినీతిపై ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని రక్షించాలంటే భాజపా ప్రభుత్వం రావాలని.. ప్రజలకు విశ్వాసం కల్పించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు జరగవని పేర్కొన్నారు. కేంద్రం సాయంతోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు.

## భారత్ కోసం గగనతలాన్ని తెరచిన ఇరాన్.. 1000 మంది విద్యార్థులు స్వదేశానికి!

భారత్ కోసం ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన దాదాపు 1000 మంది భారతీయులు కొన్ని గంటల్లో భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సింధు' లో భాగంగా ప్రత్యేక విమానాల్లో వీరు స్వదేశానికి రానున్నారు.

ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్‌లోని పలు నగరాల నుంచి ప్రత్యేక విమానాలు భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. తొలి విమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు దిల్లీ చేరుకోనుండగా.. మరో రెండు విమానాలు శనివారం దిగనున్నట్లు సమాచారం. అయితే, దీనికి ముందు ఇరాన్ నుంచి ఇప్పటికే 110 మంది విద్యార్థులు దిల్లీకి చేరుకున్నప్పటికీ వీరు తొలుత ఆర్మేనియా.. అక్కడ నుంచి భారత్‌కు వచ్చారు.

అమెరికా గ్రీన్‌సిగ్నల్ కోసం వేచి చూడలేం: నెతన్యాహు

వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీయులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

## చిలమత్తుర్ లో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

### తహసీల్దార్ నటరాజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 21**




చిలమత్తూరులోని రెవెన్యూ భవన్‌లో రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో 1786లో తొలిసారిగా బోర్డ్ ఆఫ్ రెవెన్యూ ఆవిర్భావం పురస్కరించుకుని ఏటా జూన్ 20న జరుపుకునే రెవెన్యూ దినోత్సవాన్ని శు క్రవారం చిలమత్తూరులోని రెవెన్యూ మండలం నుంచి రెవెన్యూ ఉద్యోగులు, అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు హాజరయ్యారు.స్థానిక తహసీల్దార్ నటరాజన్ చేతుల మీదుగా వారికి శాలువాలతో,పూలమాలలతో, పుష్ప గుచ్ఛలతో ఘనంగా సత్కరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను జూన్ 20 నా సన్మానించుకోవాలని సూచించింది.రెవెన్యూశాఖ చరిత్ర, విశిష్టతను ఎప్పటికప్పుడు ప్రజలకు మరిన్ని మంచి సేవలను అందించేలా చట్టాలపై విస్తృత అవగాహన ఉండాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘ కార్యదర్శి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ ఉద్యోగులు సరిహద్దులో సైనికునివలే అలుపెరుగని సేవలను ప్రజలకు అదించాలన్నారు.రెవెన్యూ ఉద్యోగులకు చట్టాలపై అవగాహన కోసం చిలమత్తూరు మండలంలో త్వరలోనే శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కృషి జరుగుతోందన్నారు. ఉద్యోగకాలంలో అత్యుత్తమ సేవలందించిన రిటైర్డ్ తహసీల్దార్ జయరాం,విఆర్ఓ ప్రభాకర్,గ్రామ రెవెన్యూ అధికారులు, వార్డు రెవెన్యూ కార్యదర్శులు, గ్రామ సర్వే సహాయకులు పాల్గొన్నారు.

# యోగాతో గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు

విద్యార్థులందరికీ ప్రధానమంత్రి మోదీ, సీఎం చంద్రబాబు తరపున అభినందనలు. యోగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు.. ఈసారి విశాఖపట్నంలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని ప్రధాని మోదీని కోరాం. రేపు 5 లక్షల మంది యోగాంధ్రలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించబోతున్నాం.

యోగా అనేది కేవలం ఆసనాలు కాదు. మనందరికీ క్రమశిక్షణ నేర్పేది. నేను కూడా విద్యార్థి దశలో ఉన్నప్పుడు మా నాన్న నాతో యోగా చేయించేవారు. ఉదయాన్నే నిద్రలేపుతుంటే ఇబ్బంది పడేవాణ్ని. కానీ, ఆనాడు ఆయన నేర్పించిన క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయికి వచ్చా. అదే క్రమశిక్షణ పట్టుదల మీ అందరిలో ఉంది. ఏ ఆశయాలతో ముందుకెళ్లాలనుకుంటున్నారో.. ఆవిధంగా ముందుకెళ్లండి. విజన్‌తో పనిచేయండి. మీరు ఏదైతే సాధించాలనుకున్నారో ఆశక్తి మీలో ఉంది. కలలు కనండి.. కష్టపడి పట్టుదలతో కృషి చేయండి" అని మంత్రి లోకేశ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు సంధ్యారాణి, సత్యకుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బనకచర్లపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధం: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది.

ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రజాసేవ చేయకపోతే

## ప్రశాంతంగా పడుకోలేను: మోదీ

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు.

"బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి–పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు.

# వాటికి పెట్టే ఖర్చుతో

### మరో 14 ప్రాజెక్టులు పూర్తి చేయొచ్చు: ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి

ఆ మూడు బ్యారేజీల మరమ్మతులకు రూ.20వేల కోట్లు ఖర్చు అవుతోందని, అంత ఖర్చు పెట్టినా వరద ఉద్ధృతి వల్ల బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఆ మూడు ప్రాజెక్టులకు పెట్టే ఖర్చుకు బదులు ప్రాణహిత పూర్తి చేస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు.

"3 ప్రాజెక్టులు తీసేయడం వల్ల కేవలం రూ.10వేల కోట్ల నష్టం వస్తుంది. వీటికి మరమ్మతులు చేసే బదులు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో గోదావరిపై 14 చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి.

పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలి. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకు? తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి"అని ఎమ్మెల్యే కూనంనేని కోరారు.

## చంద్రబాబుతో చర్చల ప్రతిపాదన.. ముందే కుదుర్చుకున్న ఫిక్సింగ్: హరీశ్‌రావు

హైదరాబాద్: బనకచర్ల అసలు బాగోతం దిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో బయటపడిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో ముందే లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని గోదావరి, కృష్ణాలో 1500 టీఎంసీలు ఇస్తే చాలంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేబినెట్ సమావేశం ఏర్పాటు, చంద్రబాబుతో చర్చల ప్రతిపాదన ముందే కుదుర్చుకున్న ఫిక్సింగ్‌లో భాగమని స్పష్టమైందన్నారు. దిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ సందర్భంగా బనకచర్లపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. "గోదావరిలో తెలంగాణకు ఇప్పటికే ఇచ్చిన జీవోల ఆధారంగా 968 టీఎంసీల హక్కుతోపాటు సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల్లో 1950 టీఎంసీలు ఇవ్వాలని కేసీఆర్ కోరారు.

# ఘనంగా యూనియన్ డే వేడుకలు

**జన సముద్రం దేవరకొండ జూన్ 21**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు ఈరోజు యూనియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏన్విటీ, సీఎం ఫణిదర్ కామ్రేడ్స్ తో కలిసి యూనియన్ ఫ్లాగ్ ఆవిష్కరించి, వై తారక్ నాథ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం స్కూలు విద్యార్థులకు 80 మందికి స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఏన్విటీ మాట్లాడుతూ ఎంతోమంది యూనియన్ నాయకుల త్యాగఫలమే ఈరోజు మనము మన హక్కులని




సాధించుకుంటున్నామని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఉన్నత స్థాయికి చేర్చిన మహా నాయకుడు చిరస్మరణీయుడు యూనియన్ ఒక బుక్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్స్ ఏర్పాటు చేసిన అమరజీవి అన్న తారక్ నాథ్ అన్న గారికి ఇవే మా నివాళులు. నేటి తరం నాయకులు వాటినీ అనుసరిస్తే చాలు మన యూనియన్ ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటుంది ముందుకు వెళుతుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్ పాండు నాయక్,ఏన్ వెంకటరామ్, చరణ్, శ్రీనివాస్, గోపాలకృష్ణ, శాంతా నాయక్, సాయి కిషోర్, శ్రీనయ్య ,వెంకన్న, మనిషా, స్వాతి , నీరజ, ఖాజా, వెంకట్ ,పవన్ నాయుడు, జయప్రకాష్, సాయి, అనుదీప్, బాలస్వామి, కుమార్, సురేష్, చంద్రబాబు, కేవీఎం, వెంకట్, కోటేశ్వరరావు, చక్రపాణి, శ్రీకాంత్, రాజకుమార్, కలమ్మ, ప్రవీణ్, దేవరకొండ, చింతపల్లి, మల్లెపల్లి, నాంపల్లి, గుడిపల్లి, చెరుకుపల్లి ,పులిచెర్ల శాఖల కామ్రేడ్స్ పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఆల్ ఇండియా బైక్ రైడర్ అజీజ్ కి ఘన స్వాగతం

**జన సముద్రం దేవరకొండ జూన్ 21**
ఆలిండియా బైక్ రైడ్ చేసి తన సొంత గ్రామమైన దేవరకొండకు విచ్చేసిన అజిస్ కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అజిస్ కి అధ్యక్షుడు ఏన్విటీ, కొండ్ర సుజిత్ సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించి విజయవంతంగా తిరిగి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుడు ఏన్విటీ మాట్లాడుతూ ఏప్రిల్ 18న ఆల్ ఇండియా బైక్ రైడ్ మొదలుపెట్టి 27,000



వేల కిలోమీటర్లు తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాదాపు అన్ని రాష్ట్రాలు తిరిగి దాని యూట్యూబ్ లో సంచలనం సృష్టించాలని అనుకోవడంతో పాటు ఆల్ ఇండియా బైక్ రైడ్ నిర్వహించి దేవరకొండ పట్టణానికి ఎంతో పేరు తెచ్చిన అజిస్ నీ మెచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, నాగసింహం ,రుద్ర కృష్ణ, మల్లేష్, శ్రీను, అంజరావన్, ఆరిఫ్, జోయల్, బబ్లు, అఖిల్, నవీన్, ప్రశాంత్, గురుజిత్, కమలేష్ ,మిన్ను, కార్తీక చారి, విక్కీ, కిట్టు, నిఖిల్, చరణ్, చక్రపాణి ,చందు, షాబాజ్, విజెర్, రేహాన్, షోయల్ ,రాజగోపాల్, ప్రవీణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలోని పలు వార్డులు సందర్శించిన

# జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల జూన్21 జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
రాయికల్ పట్టణంలోని పలు వార్డులలో సందర్శిస్తూ కెసిఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తే,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. సానిటేషన్ మీద కనీసం శ్రద్ధ కూడా ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. కవితక్క కృషి వల్లే రాయికల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటు అయిందని అన్నార. కవితక్క వల్ల రాయికల్ పట్టణ అభివృద్ధి చెందిందని,కల్వకుంట్ల కవితక్క నిజాంబాద్ ఎంపీగా ఉన్నప్పుడు రాయికల్ పట్టణ అభివృద్ధి



కోసం మంజూరు చేసిన 25 కోట్ల రూపాయలలో ఇంకా రెండున్నర కోట్ల రూపాయల మిగిలి ఉండడంతో ఆ మిగిలిన నిధులతో పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీలను పూర్తి చేయాలని అన్నారు.డ్రైనేజీ లేక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు బాధపడుతున్నారని వెంటనే డ్రైనేజీలు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని అన్నారు. ఇప్పుడున్న అసమర్థత సీఎం వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం లో రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్,కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి,మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ,నాయకులు మహేష్ గౌడ్, తిరుపతి, ప్రశాంత్ రావు,రామ్ చంద్ర, వినోద్, ప్రసాద్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25వ తేదీన వరంగల్లో జరుగు ఆపరేషన్ కగర్ వ్యతిరేక

# సదస్సును జయప్రదం చేయండి .. గోడపత్రికల ఆవిష్కరణ

- **సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 20**
మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో ఆపరేషన్ వ్యతిరేక సదస్సు గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన వరంగల్ లో ని అబూనుస్ ఫంక్షన్ హాల్ లో మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో దాడి చేయడాన్ని ఖండిస్తూ తక్షణమే శాంతి చర్చలు జరపాలని కోరుతూ నిర్వహించే సదస్సును



జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు ఆపరేషన్ 'కగార్ 'ని రద్దు చేయాలనీ, మావోయిస్టు పార్టీ తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు నిర్వహించాలని, కాల్పుల విరమణ పాటించాలని, దేశం లోని అడవి ని అడవి లో ఉన్న ఖనిజా సంపదని బడా కార్పొరేట్ శక్తుల కి అప్పచెప్పడానికి,అడవి నుండి ఆదివాసులని వెళ్లగొడుతున్నారని, వారికీ అండగా ఉన్న నక్సలైట్ లని ఆపరేషన్ కగార్ పేరు తో బుటకపుఎన్కౌంటర్ చేస్తున్నారని, కా!గాజర్ల రవి ని కూడా బుటకపు ఎన్కౌంటర్ చేసారని, ఈ ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరపాలని, ఆపరేషన్ కాగారు కి వ్యతిరేకంగా ( సిపిఐ ఎంఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, నిరసన, సదస్సు లు నిర్వహిస్తున్నామని తెలిపరు. ఈ సందర్భంగా జరిపే సదస్సును ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విప్లవ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మహబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు ఎస్ డి ఎల్ సి కార్యదర్శి హలవత్ లింగ్యా, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు బట్టు చైతన్య, సామ పాపయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి భువనగిరి మధు, అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, పార్టీ పట్టణ కార్యదర్శి తేలబోయిన లక్ష్మయ్య, డివిజన్ నాయకులు పర్వత కోటేష్, రామచంద్ర మురళి, గజ్జి లింగన్న, అచ్చన్న,తిరుపతమ్మ, కడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్నలు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్ కుర్మాచలం వెంకటేశ్వర్లు మరియు దాతల సహాయంతో విద్యార్థికి సహాయం

**జనసముద్రం న్యూస్ జూన్ 21 హుజురాబాద్**
వేద భారతి విద్యాపీఠం, హన్మకొండ స్థాపకులు శ్రీ కూర్మాచలం వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ తెలుగు జి.ప. ఉన్నత పాఠశాల సింగపూర్ మరియు, దాతల సహకారంతో జి.ప. ఉన్నత పాఠశాల లో పదవ తరగతి లో 2024?2025 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల(541 మార్క్స్) టాపర్ గా నిలిచిన కొండి సాహిత్య కు ఉన్నత చదువుల నిమిత్తం రూ. 50,000 (యాభై వేల రూపాయలు)




మండల విద్యాధికారి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ భూపతి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థి కి అందించి అభినందించనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

# రైతుల సేవలో...యువ నాయకుడు మద్దుల ప్రశాంత్

- **సొంత ఖర్చులతో మొరంతో రహదారి ఏర్పాటు**



**జనసముద్రం న్యూస్ జూన్ 21 వీణవంక**
ఆరుగాలం కష్టపడి శ్రమించే రైతన్నలు ప్రతినిత్యం పంట పొలాలకు వెళ్లేందుకు బురదమయమైన మార్గము గుండా వెళుతుండడంతో వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ ముందడుగు వేశాడు.. వీణవంక మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి ,సమ్మిరెడ్డి ,కోమల్ రెడ్డి , సంపత్ ,రాజిరెడ్డి , కుమార్ ,కొండల్ రెడ్డి ,గ్రామ రైతులు పాల్గొన్నారు



# సకాల వర్షాల కోరికతో కప్పతల్లి పూజ

# పెద్ద పాపయ్యపల్లిలో సంప్రదాయ ఆచరణ

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్, జూన్ 21:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లిలో వర్షాభావాన్ని పోగొట్టేందుకు గ్రామస్తులు సంప్రదాయ పద్ధతుల్లో కప్పతల్లి పూజ నిర్వహించారు. వానలు సకాలంలో కురిసి పంటలకు ఉపయుక్తంగా ఉండాలని ఆశిస్తూ గ్రామంలోని రైతులు, మహిళలు కలిసి కప్పలను అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.పాటలు పాడుతూ,భక్తిశ్రద్ధలతో కప్పతల్లి పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అన్నదాతలు సంతోషంగా ఉండాలని ప్రజలు ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ పూజలు పాతకాలం నుంచి సంప్రదాయంగా నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. వర్షాలు కురిసే వరకు పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రావుల వేణుగోపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భరత్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట,స్వర్ణ గిరి మరియు భద్రకాళి

# ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

- **హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్**




**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 21**
యాదగిరిగుట్ట,స్వర్ణ గిరి మరియు భద్రకాళి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 27న కలదని హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడును , ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.1000/-, పిల్లలకు రూ.600/- గా నిర్ణయించబడినదని, వాటర్ మరియు అల్పాహారం సౌకర్యం కలదు . అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9441404841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**జన సముద్రం దేవరకొండ జూన్ 21**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు,టై బెల్ట్ అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. శు క్రవారం దేవరకొండ పట్టణంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లు,టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆరోపించారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు,జామీర్ బాబా,పేట అభి,అంజి, వెంకటేష్ ,మహేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.



# టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి కి మొక్క ఇచ్చిన

- **హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న.......**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 20**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శు క్రవారం ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న టౌన్ సిఐగా బాధ్యతలు తీసుకున్న గట్ల మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి వారికి కుండీలో పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ....అడుగంటి పోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీని కోసం అందరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా చేసినట్లు అయితే వర్షాలు సకాలంలో కురుస్తాయని అన్నారు. అలాగే ప్రతి ఇంటిలో రెండు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు ఇలా చెయ్యడం వల్ల భూగర్భ జలాలల్లో సమృద్ధిగా నీరు అధికంగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్. విలేకర్లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి...

- **విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..**
- **పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 20**

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి 8 రోజులు కావస్తున్న కూడా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వ విద్యాసంస్థల మౌలిక సదుపాయాలను కల్పించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు. శుక్రవారం తొర్రూర్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాజరై వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు టాయిలెట్స్ త్రాగునీరు మరియు విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు మూత్రశాల లేకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఫర్నిచర్లు, తరగతి గదిలో ఫ్యాన్స్ లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వారు మండిపడ్డారు. అలాగే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ నోట్ బుక్స్ తొందరగా ఇవ్వాలని 6 తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు తెలుగు, హిందీ, గణితం సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని కోరారు. కొన్ని పాఠశాలల్లో నన్నుతో భోజనం అందించకుండా నాసిరకంగా పెడుతున్నారని అర్థం చేస్తున్నారు. తక్షణమే స్థానిక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఆసుపత్రులలో సేవలకు సంబంధించిన వివరాలను పొందుపరచాలి

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.20**

మహబూబాబాద్, జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత



సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో ప్రదర్శించాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఆయన హెచ్చరించారు. అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఈ తనికీలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్ కుమార్,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా జానకి రాములు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.21) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.రి.నెం.621/2014 భువనగిరి డివిజన్ ఎన్నికలు వైయస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.చంద్రయ్య,కంపెనీ ప్రెసిడెంట్ పి.ఆనంద్ బాబు,కంపెనీ జనరల్ సెక్రెటరీ జి.బీచుపల్లి,కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.నర్సింహా,జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ రవీందర్,జిల్లా కార్యదర్శి బి.రాజేశ్వర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి.మల్లేశం,జిల్లా మహిళా



ప్రతినిధురాలు వై.స్వరూప వీరి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా పి.జానకి రాములు,కార్యదర్శిగా పి.శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి.చిన్న,వైస్ ప్రెసిడెంట్ గా కే.యాదగిరి,జాయింట్ సెక్రటరీగా ఎం.లింగస్వామి,ట్రెజరర్ గా ఎం.లింగయ్య,మహిళా రిప్రజెంటేటివ్స్ గా వి.గౌతమి మరియు పి.ప్రేమలత,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పి.శివ మరియు వి.నవీన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కంపెనీ నాయకులు మాట్లాడుతూ నూతనంగా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.వారు సంఘం యొక్క బలోపేతం కోసం పనిచేయాలని,మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మహనీయులు అడుగుజాడల్లో నడవాలని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు.అదేవిధంగా రాజ్యాంగ ఫలాలు పొందుతున్న ఉద్యోగులు అందరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

# రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి....

**జనసముద్రం న్యూస్ జూన్ 20**

బయ్యారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ శ్రీ మూల మధుకర్ రెడ్డి మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య కలిసి మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు శ్రీ గౌరవం కనకయ్య ఆధ్వర్యంలో రేపు మధ్యాహ్న 2:00 గంటలకు మన రాష్ట్ర రెవిన్యూ%ꢀ% గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగిలేటి శ్రీనివాస్



రెడ్డి బయ్యారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు గౌరవ శ్రీ పోరిక బలరాం నాయక్ ఇతర నాయకులందరూ పాల్గొననున్నారు. కాబట్టి మండలంలో ఉండబడే ప్రజలందరూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, యూత్ మండల అధ్యక్షుడు నాగరాజు, కోయగూడెం గ్రామ అధ్యక్షులు బానోత్ లింగ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిరే వెంకట్ , ఏనుగుల రాంరెడ్డి, మేఘాచారీ తదితరులు పాల్గొన్నారు..

# కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్**

**జనసముద్రం న్యూస్ జూన్ 21 హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ షో టో ఖాన్ కరాటే డు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో విజయం సాధించిన కరాటే విద్యార్థులను ఘనంగా సన్మానించనైనది.ఇట్టి సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని,తోటి కరాటే మాస్టర్స్ కు ఆదర్శంగా ఉంటూ, ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు, వారి భవిష్యత్తుకు పునాది వేస్తున్న కరాటే శ్రమజీవి మాస్టర్ ఎస్కే జలీల్ ను అభినందించి నారు.కరాటే విద్యార్థుల శారీరక



అభివృద్ధితో పాటు, వారు మానసికంగా ఎదుగుటకు అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కొనుటకు తోడ్పడుతుందన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడంతోపాటు, తోటి ఆడపిల్లలను కాపాడడానికి వారిలో ధైర్యాన్ని పెంపొందిస్తుంద నే నమ్మకాన్ని వ్యక్త పరచినారు.కార్యక్రమంలో రిటైర్డ్ పి ఈ టి సొల్లు సారయ్య,ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్, ఆకుల సదానందం, బత్తుల రాజకుమార్, టి.గోపాల్, దాసరి మల్లేశం, ఎండి సల్మాన్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఇందిరమ్మ ఇండ్లు ముహూర్తం



**జనసముద్రం న్యూస్ జూన్ 20 మల్లాపూర్ మండలం రిపోర్టర్**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ముహూర్తం చేసిన ఎంపీపీ జలపతి రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వాళ్లందరూ ప్రభుత్వం జారీ చేసిన కొలతల ప్రకారంగా నిర్మించుకోవాలి ఇండ్లు మంజూరు కాని వారు నిరాశ చెందకూడదు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని బీద ప్రజలకు అందరికీ ఇండ్లు మంజూరు చేస్తుంది అని సూచించారు

# జమ్మికుంటలో కేంద్రమంత్రి బండి సంజయ్ సహాయంతో బోర్ ఏర్పాటు

**జనసముద్రం న్యూస్ జూన్ 21 జమ్మికుంట**



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలో నీటి ఎద్దటి ఉన్న గ్రామాలలో బోర్ వెల్స్ వేయడం జరిగింది జమ్మికుంట మండలంలోని శాయంపేట, గంగ్రపల్లి, శంభోంపల్లి, పాపక్కపల్లి, బిజిగిరి గ్రామాలలో మరియు జమ్మికుంట పట్టణంలోని రామన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు సంపెల్లి సంపత్ రావు పర్యవేక్షణలో వేయించడం జరిగింది. తదుపరి అట్టి బోర్లకు మోటర్లు ఫిట్టింగ్ చేయడం జరుగుతుందని వారన్నారు..

# తుర్కాశ బండ కార్మిక సమస్యలు



**జనసముద్రం న్యూస్( జూలై 21 2025 మల్లాపూర్ మండల్ రిపోర్టర్)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం హుస్సేన్ నగర్ గ్రామం ఈరోజు జరిగిన సమావేశంలో పలువురు బండ కార్మికులు బండ కొట్టే పరికరాలు గ్రైండర్ మిషన్లు జనరేటర్లు ప్రభుత్వం ఇవ్వవలసిందిగా పలువురు గ్రామస్తులు మండల కమిటీ నాయకులు గ్రామ కమిటీ నాయకులు తమకు ఆదుకోవాలని మండల అధ్యక్షులుషేక్ మౌలానా (మున్నా) గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ చిన్న కరీం ముఖ్య సలహాదారు షేక్ ఇస్మాయిల్ షేక్ మౌలానా తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు

# రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలో 1 లక్ష, 93 వేల 851 మంది రైతులకు నిధుల మంజూరు

- **జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 20**




మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిఏలు శ్రీనివాసరావు, మురళిలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు, ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులకు రైతు భరోస పథకం క్రింద 2025 వానాకాలం సీజనుకు గాను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు అనగా తేది 20.06.2025 రోజు వరకు అందించిన పెట్టుబడి సహాయం ఎకరానికి 6000/- చొప్పున 202.49 కోట్లు, 1,93, 851 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. దీనిలో 22108 మంది ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు 30.24 కోట్లు రూపాయలు పెట్టుబడి సహాయం అందించడం జరిగింది. ప్రభుత్వం అందించిన పెట్టుబడి సహాయం రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, కలుపు మందులు కొనుగోలుకు సక్రమంగా వినియోగించుకోవడానికి అందించడం జరిగిందన్నారు,

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.21) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం జంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ జుబేర్ మరియు జంపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏర్పుల నాగరాజు,ఇస్లావత్ బాలు మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 4 కిలోల కణితిని తొలిగించిన నిర్మల ఆసుపత్రి వైద్యులు





**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.21) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ కేంద్రంలోని నిర్మల ఆసుపత్రిలో జమీలాపేట గ్రామానికి చెందిన రాణి అనే మహిళకు 4 కిలోల కణితిని డాక్టర్ ప్రశాంత్ కుమార్,డాక్టర్ మధు కుమార్,డా.ఆర్.దివిజ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేసి కణితిని తొలిగించారు.ఆపరేషన్ అనంతరం రాణి కుటుంబ సభ్యులు నిర్మల హాస్పిటల్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఐ.సి.ఎమ్.ఎస్.ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కంచరగుంట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, జూన్ 21**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని కంచరగుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఐ.సి.ఎమ్.ఎస్.ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 22.6.2025 అనగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాదాసు వెంకటేశ్వర్లు మెమోరియల్ ట్రస్ట్ యాజమాన్యం తెలిపింది. ఈ ఉచిత మెగా వైద్యశిబిరం నందు బి.పి, షుగర్, థైరాయిడ్,విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ , ఎలర్జీ ,నెమ్ము , ఆయాసం, గుండె దడ, గ్యాస్ ట్రబుల్, కీళ్ల వాతం,కాళ్ళవాపులు, ఉబ్బసం నెమ్ము , క్షయ




(టి.బి), కామెర్లు, గుండె సంబంధిత వ్యాధులు, లివర్ (కాలేయం) సంబంధిత వ్యాధులు, నరాల సంబంధిత వ్యాధులు, గురక సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు మరియు ఇతర అన్ని సాధారణ వ్యాధులకు చూడబడును. ఈ వైద్య శిబిరం నందు బి.పి, షుగర్, థైరాయిడ్,ఇ.సి.జి, ఎముకల కోసం బి.యం.డి పరీక్ష, పి.ఎఫ్.టి(ఊపిరితిత్తుల సామర్థ్యం తెలిపే పరీక్ష) మొదలైన వాటికి ఉచితంగా పరీక్షలు చేయబడును మరియు ఉచితంగా మందులు ఇవ్వబడును. ఈ అవకాశాన్ని కన్సరుగుంట మరియు పరిసర ప్రాంత ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ : 9848484559 లో సంప్రదించగలరు. గమనిక.. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట పట్టణాల నుండి ప్రముఖ వైద్యులు ఈ వైద్య శిబిరం లో పాల్గొంటారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం...ఐసిఎంఎస్ ఆశయం.

# స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపాలి.

- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని
- అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'యోగా'

**జనసముద్రం న్యూస్, జీవీఎంసీ గాంధీ పార్క్, విశాఖపట్నం,జూన్20,**

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అమ్మకం చర్యలు ఆపి ప్రభుత్వరంగంలో కొనసాగించాలని, అక్రమంగా తొలగించిన స్టీల్ కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద 'నిరసన యోగా' ఉదయం 7.30 గంటల నుండి 10.30 గంటల వరకు చేపట్టింది. సేవ్ వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలి, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని పెద్దఎత్తున నినాదాలు చేసి యోగా జరిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, 78వవార్డు కార్పొరేటర్ బి.గంగారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు అమ్మకం ఆపుతున్నట్లు నరేంద్రమోడీ రేపు విశాఖలో జరుగుతున్న యోగాంధ్రలో ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు. గత నాలుగున్నర సం?లుగా స్టీల్ పరిరక్షణకోసం ఆంధ్రరాష్ట్ర ప్రజలు పోరాడుతున్నా కేంద్రప్రభుత్వం చీమకుట్టినట్లుగా



వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. ప్లాంట్ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను 4వేల మందిని అక్రమంగా, అన్యాయంగా తొలగించడానికి కేంద్ర, రాష్ట్రాలు పూనుకోవడాన్ని విమర్శించారు. గంట జరిగే యోగా కార్యక్రమానికి వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేయడం సరైందికాదన్నారు. ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించి తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు, జెఎసి కన్వీనర్ బి.నాగభూషణం మాట్లాడుతూ విశాఖ ఉక్కు %-% ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను అమ్ముతామంటే ఆంధ్రరాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ప్లాంట్‌లో అదనంగా ఉద్యోగాలు వేయడానికి అవకాశం ఉన్నా మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చర్యల్లో భాగంగా ఉన్న ఉద్యోగులను, కార్మికులను తొలగించడానికి పూనుకుందన్నారు. దీనిని ఆపాల్సిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మోడీకి భజనచేస్తూ కార్మికులపై నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. విశాఖకు వస్తున్న మోడీ తక్షణమే విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేసారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, సిఎఫ్‌టియుఐ రాష్ట్ర అధ్యక్షులు కనకారావు, ఎపిఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి దేవా మాట్లాడుతూ యోగా పేరుతో ప్రజల సమస్యలను, కార్మికుల సమస్యలను పక్కకుపోయాయన్నారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమం గత నాలుగున్నర సంవత్సరాలుగా జరుగుతున్నా మోడీ, బాబూలుకు పట్టడం లేదన్నారు. ప్లాంట్ పరిరక్షించాలని, సొంతగనులు కేటాయించాలని, కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని తదితర డిమాండ్లతో చేపట్టే యోగాకు ప్రజలు, కార్మికుల నుండి మంచి స్పందన లభించందన్నారు. భవిష్యత్‌లో ఈ ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, బి.జగన్, ఎం.సుబ్బారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యు.ఎస్.ఎన్.రాజు, ఎస్.శ్రావణ్‌కుమార్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు, అధ్యక్షులు జి.అజయ్, డి.వెంకటరమణ, ఐద్వా నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, కె.కుమారి, రమణి, కొండమ్మ, పెన్షనర్స్ సంఘం నాయకులు వి.తులసీరాం, కుమార్‌మంగళం, అనపర్తి అప్పారావు, మత్యకార్మికసంఘం నాయకులు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు,,

## పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు నింపాలన్నదే నా కర్తవ్యం

- అభివృద్ధిలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దుతాం
- బుక్కపట్నం,ఎనుముల పల్లి చెరువు కట్టపై జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, జూన్ 21:-**

పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు 2 రిజర్వాయర్లను నింపడమే నా కర్తవ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.గత ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువులను వచ్చే మూడేళ్లలో కృష్ణా జలాలతో నింపుతామన్నారు.అంతకు ముందుగానే చెరువుల కరకట్లను పటిష్టం చేసే విధంగా సాగునీటి కాలువలను మరమ్మత్తులు చేపట్టే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.బుక్కపట్నం చెరువు కట్టపై రూ.13.43 లక్షలతో,పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుముల పల్లి వద్ద రూ.2.09 లక్షలతో మంజూరైన జంగిల్ క్లియరెన్స్,కాలువ మరమ్మత్తు పనులను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెరువు కరకట్ట మరమ్మత్తుల కోసం కోటి రూపాయలతో ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని ప్రస్తుతం 13.43 లక్షలు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి రంగాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజక వర్గంలోని అన్ని చెరువులను ఈ మూడేళ్లలో నింపే కార్యక్రమానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.చెరువులను నింపి ఈ పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా



కాకుండా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ముందుగా కాలువ గట్లు చెరువుల కరకట్ట కాలువ నిర్మాణాలు పటిష్టం చేయడానికి బుక్కపట్నం చెరువు కట్టపై 13.43 , ఏనుముల పల్లి చెరువు కాలువ పనులకు రూ.2.09 లక్షల తో తొలి విడతగా మంజూరైన రూ 15 .52 లక్షలతో అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు.వీటి పనులు పూర్తయితే అన్ని చెరువులకు నీళ్లు తీసుకొచ్చి పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అత్యంత కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్రంలోనే పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం లో నిలుపుతారనే నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో బలంగా ఉందని పేర్కొన్నారు.దేశంలో జై సల్మేర్ తరువాత అత్యంత కరువు ప్రాంతం ఈ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొత్తగా ఏర్పడిన సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అన్నారు.ఈ ప్రాంతంలో సుమారు 17 సార్లు కరువు వచ్చిందని గుర్తు చేశారు. వెయ్యి అడుగులు తవ్విన నీరు లభించని పరిస్థితిని ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 లో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. 2014 నుంచి 2019 వరకు ఫేస్ 1 ఫేస్ 2 కింద కాల్వపనులు పూర్తిచేసి చెరువులకు నీళ్లు పారించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు.2019లో అధికారంలోకి వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం కనీసం ఒక చుక్క నీరు చెరువులకు తీసుకురాలేకపోయారని విమర్శించారు.ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు.మరి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం,సత్యసాయి జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు రూ.400 కోట్లతో హంద్రీ నీవా కాలువ వెడల్పు పనుల కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.అంతే కాకుండా నియోజకవర్గంలో ఒకవైపు సంక్షేమం తో పాటు అభివృద్ధి పనులు,సాగునీటి పనులు సాగుతున్నాయని గుర్తు చేశారు.అనంతరం ఎనుములపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర ఆలయం మరియు శివాలయంలో మాజీ మంత్రి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఆలయ పూజలు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టపర్తి అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్,టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ , బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్,మల్లిరెడ్డి, వలిపి శ్రీనివాసులు,సాగునీటి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు,తెలుగు మహిళా నాయకురాలు యశోద రాయుడు, భాగ్య, మాధవి, గంగాధర్ , శ్రీనివాసులు నాయుడు, సురేష్ ,కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నాను అంటే సహాయం చేయడానికి ముందుండే తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఓం ప్రకాష్.

**ద్వారకాతిరుమల జనసముద్రం న్యూస్ జూన్ 20.**





ద్వారకా తిరుమల గ్రామంలో ఇటీవల కాలంలో యాదవ కళ్యాణ మండపం వద్ద జరిగిన బైక్ యాక్సిడెంట్ లో ద్వారకాతిరుమల గ్రామం నివసిస్తున్న బలబద్ర బాల బాలాజీ శ్రీనివాస్ అకాల మరణాన్ని చింతిస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించిన ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ అప్పుడు వారి పిల్లలు భవిష్యత్తుకు చదువుకి అవసరమైన బాధ్యతలను తీసుకుంటానని చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆ ఇచ్చిన మాట ప్రకారం వారిద్దరు కుమారులను శ్రీ శ్రీనివాస మోడరన్ స్కూల్ లో పెద్ద కుమారుడు బలభద్ర సాయి మనోజ్ 10 తరగతికి రెండో కుమారుడు బలబద్ర నాగ ప్రవీణ్ కి 8 తరగతికి సంబంధించిన వారి స్కూల్ ఫీజు 68,000/రూపాయలు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ అయినా దావులూరి ప్రభాకర్ చెక్కు రూపేనా అందించడం జరిగింది

## లోకేశ్వరీ కి శుభాకాంక్షలు తెలిపిన చమర్తి జగన్మోహన్ రాజు

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 21**



ఏపీ లా సెట్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన ఒంటిమిట్టకు చెందిన లోకేశ్వరీ కి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జమతి జగన్మోహన్ రాజు శుభాకాంక్షలు తెలిపారు

2024 2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎల్ ఎల్ ఎం లా సెట్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి . ఈ ఫలితాలలో ఒంటిమిట్ట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లాయర్ సుధామణి కుమార్తె యనమల లోకేశ్వరి రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించారు. ఈ నేపథ్యంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్థి జగన్ మోహన్ రాజు శుక్రవారం ఫోన్ ద్వారా లోకేశ్వరి తో మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. మంచి న్యాయవాదిగా పేరు తెచ్చుకోవాలని, ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.




## యోగాంధ్రను జయప్రదంచేయండి

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 21**

ఈనెల 21 శనివారం ఉదయం ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద జరగనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు పిలుపునిచ్చారు ప్రపంచ యోగా దినోత్సవం కి బ్రాండ్ అంబాసిడర్ గా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారన్నారు వేగవంతమైన జీవన విధానంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనారోగ్యంలో ప్రజలు పడుతున్నా రన్నారుప్రపంచ యోగ దినోత్సవం యోగాంధ్రగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు నేడుఒంటిమిట్టలో జరిగే యోగ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఒంటిమిట్ట మండల ప్రభుత్వ అధికారులు హాజరు అవుతున్నట్లు చెప్పారు యోగాంధ్ర కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలి కోరారు

## ముటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా డే ట్రయల్





**జనసముద్రంన్యూస్, జూన్ 21, దుర్గి మండలం**

ఈనెల 21న విశాఖపట్నం లో జరిగే ఇంటర్ నేషనల్ యోగా డే వేడుకలలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20.6.2025 అనగా శుక్రవారం సాయంత్రం పిఈటి సార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కొన్ని యోగాసనాలు ట్రయల్ వేయించటం జరిగింది. విద్యార్థులు సార్ చెప్పిన మాటలు శ్రద్ధగా వింటూ యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ...

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,జూన్20,**



జాతీయ పార్టీ అధ్యక్షులు గొ" శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాలు మేరకు ఈ నెల 23వ తేదీన జరిగేలి"యువత పోరు పోస్టర్‌లి ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారులి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకూటి చందు గారు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గారు,మాజీ ఎమ్మెల్యే,దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ గారు,గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి గారు,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు గారు,మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ గారు,చింతలపూడి వెంకట రామయ్య గారు,రాష్ట్ర నాయకులు,జిల్లా కమిటీ,కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుమాను చెట్టు నుంచి జారి పడిన వ్యక్తి మృతి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్‌తేది జూన్ 21**



అల్లూరి సీతారామరాజు జిల్లా, మంప పోలీస్ స్టేషన్ పరిధిలోని బూదరాళ్ల పంచాయతీ, బాలరేవుల గ్రామానికి చెందిన మెట్టడం రాజుబాబు (వయసు 31), తేనె కోసం చిరుమాను చెట్టెక్కిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. మొట్టడం రాజుబాబు తన స్వగ్రామానికి సమీపంలో ఉన్న జువ్వరేవుల కొండ ప్రాంతానికి తె 11-06-2025 దిన బుధవారం రాత్రి 8:00 గంటల సమయంలో తేనె పట్టు ఉన్నట్టు తెలుసుకొని వెళ్లారు. చెట్టెక్కిన సమయంలో అనుకోకుండా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తల వెనుక భాగానికి బలమైన గాయం, నడుము భాగంలో గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే రాజుబాబును సహాయకులైన గ్రామస్తులు మెట్టడం పండు దొర, పోయివా నాగేశ్వరరావు, రామారావు, పలాస వెంకట్రావు లు ఆయనను ఇంటికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భం తెలిసిన వెంటనే అతని అన్న మెట్టడం కృష్ణ అంబులెన్స్ సాయంతో రాజేంద్రపాలెం పి.హెచ్. సి.కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, ఆ తర్వాత విశాఖపట్నంలోని కేజీహెచ్ కు తరలించారు. అయితే.కెజి హెచ్. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో, నిన్న అనగా 19-06-2025 వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో రాజుబాబు మృతి చెందినట్లు, ఈ ఘటనపై రాజుబాబు కుటుంబ సభ్యులు ఎటువంటి అనుమానం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా భావిస్తున్నామని తెలుపుతూ మృతుని అన్న మంప పోలీస్ స్టేషన్.కు వెళ్లి ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పైన మంప,పి. ఎస్ నందు శ్రీ కొయ్యూరు సి. ఐ. మరియు మంప ఎస్. ఐ ఆదేశాలు మేరకు ఏ. ఎస్. ఐ. జి. వి. ఎస్. సుబ్రహ్మణ్యం కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూలై9దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**జనసముద్రం న్యూస్, గాజువాక, విశాఖపట్నం, జూన్20,**
జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ 5 వ మహాసభ గాజువాక జోన్ నూతన కమిటీ ఎం. రాంబాబు, (గౌరవ అధ్యక్షులు) నక్క నాగరాజు, (అధ్యక్షులు) నడిపల్లి రాజు, (ఉపాధ్యక్షులు) గొలగాని అప్పారావు (ప్రధాన కార్యదర్శి) బత్తిన మీనాక్షి,(సహాయ కార్యదర్శి) గొల్ల రామ (కోశాధికారి) గా ఎన్నికయ్యారు. మహాసభ కర్తవ్యాలు 2025సం,.జూలై 9వ తేది దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి, 2025 - 2026



సిఐటియు ఆల్ ఇండియా మహాసభ జయప్రదం చేయాలి. ఇంజనీరింగ్ వాటర్ సప్లై కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు 36 జీవో ప్రకారం 21000/- %ు% 24500/- చెల్లించాలి, కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ ఆప్కాస్ వర్కర్స్ కు తల్లికి వందనం, సూపర్ సిక్స్, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలి, డెత్, లేదా రిటైర్మెంట్ కార్మికుల పోస్టు భర్తీ చేయాలి, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి అని అన్నారు. ఈ తీర్మానాలు బలపరుస్తూ సభ్యులు ఆమోదం చేశారు. నూతన కమిటీ సభ్యులు నిజాయితీగా కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చెయ్యాలని నిర్ణయించారు. పి. వెంకటరెడ్డి, ఉరుకూటి రాజు, టి.నూక రాజు, ఏ. నూకేశ్వరరావు, కే. కిరీటం, బంగారు నాయుడు, తదితరులు హాజరయ్యారు.

# ఆరోగ్యంధ్ర ప్రదేశ్ యే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

- **ప్రతి ఒక్కరూ యోగా డే లో పాల్గొనాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు**
- **21 న హిందూపురంలో జరిగే యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరు**





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్ జూన్ 21:-**
ఆరోగ్యంద్రాప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రతిఒక్కరూ ఆయా ప్రాంతాల్లో నిర్వహించే యోగా కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.విశాఖ పట్నం లో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రులు,ఎమ్మెల్యేలు ఎంపీలతో కలసి సుమారు 5లక్షల మంది తో యోగా డే నిర్వహిస్తున్నారని తెలిపారు. యోగా చేయడం వల్ల మనిషి ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.అందుకే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం చేపట్టారని అందరూ ఇందులో భాగస్వామ్యులు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సత్యసాయి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో హిందూపురం లో ఉదయం 6.30 గంటలకు నిర్వహించే యోగా దినోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

# ప్రజాసంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం

- **అధికారులు అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**
- **ఎంపిపి తేతలి సుమ..**




**జనసముద్రంన్యూస్: బిక్కవోలు జూన్:21**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండల ప్రజాపరిషత్ కార్యలయంలో శుక్రవారం సర్వసభ్యసాధారణ సమావేశం నిర్వహించారు.ఈసమావేశం మండల అధ్యక్షురాలు తేతలిసుమ అధ్యక్షతన ఎంపిడివో శ్రీనివాస్ నిర్వహించారు.ఈసమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వం గ్రాంటు పొందిన పనుల వివరాలు తెలియజేసారు.అలానే మండలంలోని గ్రామాలులో గల సమస్యలును ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వాటిని పరిష్కారం చేస్తామని సంబంధిత అధికారులు తెలియజేసారు. శనివారం అంతర్జాతీయ యోగాడే సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పకుండా యోగా కార్యక్రమంలో పాల్గొనాలిని ఎంపిడివో శ్రీనివాస్ సూచించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షురాలు తేతలి సుమ మాట్లాడుతూ ప్రజలుకు అధికారులు అందరూ అందుబాటులో ఉండాలిని,ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం వలన ప్రజలుకు అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండి వాటిని వివరించి,వారికి ఎమైన సమస్యలు ఉంటే పరిష్కారించాలిని, సచివాలయ అధికారులు, సిబ్బంది ఎక్కడికైన వేళ్ళితే ఖచ్చితంగా సచివాలయంలో పుస్తకంలో నమోదు చేసి వేళ్ళేలా సూచనలు ఇవ్వాలిని తెలియజేసారు.మనందరం కలిసికట్టుగా పనిచెస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా ఆమె అధికారులు సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ,ఎంపిడివో శ్రీనివాస్ ,ఎంపిపి తేతలి సుమ,వైస్ ఎంపిపి,జేడ్పీటిసి సభ్యురాలు,మండల అధికారులు,ఎంపిటిసీలు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా, విజయవాడలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు వివంత హెూటల్ నందు అట్టహాసంగా నిర్వహించారు.




**21-06-2025: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**
ఏపీ ఛాంబర్స్ సభ్యులు మరియు అమరావతి బోటింగ్ క్లబ్ అధినేత డా కాకాని తరుణ్ సంయుక్తంగా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 100 మంది సభ్యులచే యోగా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంకు విశిష్ట అతిథిగా 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ పాల్గొన్నారు. జూన్ 11వ తేదీన జరిగినటువంటి విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదిపై దాదాపు 1000 మంది వివిధ రకాల అసోసియేషన్ సభ్యులచే నీటిపై నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వరల్డ్ రికార్డ్స్ ఘనత సాధించారు... ఈ మేరకు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ నుంచి ఫ్రాన్స్ కు చెందిన ఆలీషా రెనాల్డ్ విజయవాడకు విచ్చేసి అధికారికంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేశారు... అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ.. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు నెల రోజుల నుంచి అన్ని గ్రామాల్లో వార్డుల్లో యోగాపై అవగాహన కల్పిస్తూ ఒక పండగ వాతావరణంలా దాదాపు నెల రోజులు పాటు 6వేల మంది ట్రైనర్స్ చే యోగాంధ్ర నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.. రానున్న రోజుల్లో విజన్ 2047కు ఎన్టీఆర్ జిల్లా కృషి ఎంతగానో దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.. ఎన్టీఆర్ జిల్లాకు వరల్డ్ రికార్డ్స్ దక్కడం ఎంతో అభినందనీయమన్నారు... యోగపై ప్రజలు మరింత అవగాహన పెంచే దిశగా అడుగులు వేస్తామని యోగా వలన ఆరోగ్యానికి కలిగే లాభాలు ప్రతి ఒక్కరికి తెలియపరచాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమం ఇంత ఘనవిజయంగా నిర్వహించిన అమరావతి బోటింగ్ క్లబ్ సంస్థకు మరియు డాక్టర్ కాకాని తరుణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# యోగ ఆంధ్ర కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైనగోపాలపురం శాసనసభ్యులు.



**ద్వారకాతిరుమల జనసముద్రం న్యూస్ జూన్ 21.**
యోగ ఆంధ్ర కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఈరోజు అనకాపల్లి లోని నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ పీల గోవింద సత్యనారాయణ కార్యాలయంలో విశాఖలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులతో సమావేశం నిర్వహించారు




# తల్లికి వందనం పథకం అమలు చేయడంతో లబ్ది చెందిన తల్లిదండ్రులు నాయకులు పాలాభిషేకం.





**ద్వారకాతిరుమల జనసముద్రం న్యూస్ జూన్ 20.**
ద్వారకాతిరుమల మండలం సిహెచ్ పోతేపల్లి గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో తల్లికి వందనంలో భాగంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి డబ్బులు వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పిల్లల తల్లిదండ్రులు నాయకులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి విద్యా శాఖ మంత్రి ఎవరు నారా లోకేష్ స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారి సంతోషం వ్యక్తం చేశారు అనంతరం స్థానిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు బంగారం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గాజులు గణేష్ విద్యా కమిటీ చైర్మన్ పని గ్రామ పార్టీ కార్యదర్శి బాలు శేఖర్ లింగస్వామి మరియు కూటమినాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామము నకు చెందిన దేశావతు వేణు ల వద్ద నుండి మొత్తం (40) లీటర్ల నాటు సారాయి సుజూకి బ్రెజ్జా కార్ నం: ఏపీ 40 ఏ వి 1989 లో రవాణా చేస్తుండగా స్వాధీన



**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్ 21**
అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు కె .వి. ఎన్.ప్రభు కుమార్ , ఆదేశాలు మేరకు ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ.భోగేశ్వర రావు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా లింగాపాలెం మండలం తివాచీలకారయుడుపాలెం గ్రామము, మట్టంగూడెం గ్రామము నకు చెందిన పెనమలూరు చంటమ్మ జెర్రిపోతుల మారేశ్వరావు మరియు చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామము నకు చెందిన దేశావతు వేణు ల వద్ద నుండి మొత్తం (40) లీటర్ల నాటు సారాయి సుజూకి బ్రెజ్జా కార్ నం: ఏపీ 40 ఏ వి 1989 లో రవాణా చేస్తుండగా స్వాధీన పరచుకొని , (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, మరియు వీరికి బెల్లం సరఫరా చేసిన వ్యక్తి ఫాతిమాపురం గ్రామము నకు చెందిన అద్దంకి విశ్వేశ్వర రావు వద్ద నుండి (5) కేజీలు బెల్లం ను స్వాధీన పరచుకొని సదరు వ్యక్తి ను అదుపులోకి తీసుకొని , వారి నలుగురు పై కేసు నమోదు చేయడమైనది !

# 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలసన్నద్ధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న

- **పందలపాక జిల్లాపరిషత్ హైస్కూల్**



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు జూన్:21**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం లో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సన్నద్ధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న పందలపాక గ్రామంలో పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ద్వారంపూడి యువరాజారెడ్డి యోగా గురువుగా ఉపాధ్యాయులు విద్యార్థులచే ప్రతిరోజు యోగ సన్నద్ధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశానుసారము నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పాఠశాల క్రీడా ప్రాంగణము నందు సామూహిక యోగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వ్యాయామ దర్శకులు యువరాజారెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఎవరైనా ఈ సామూహిక యోగ కార్యక్రమంలో పందలపాక ఉన్నత పాఠశాల నందు పాల్గొనవచ్చునని ఆయన ఆహ్వానించారు..

# చింతూరు ఐటిడిఏ పరిధిలో ఆధార్ మేగా క్యాంపులు ప్రారంభం



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 21**
చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గారి ఆధ్వర్యంలో జూన్ 24వ తేదీ మంగళవారం నుండి మూడు రోజులపాటు ప్రత్యేక ఆధార్ మేగా క్యాంపులు నిర్వహించబడనున్నాయి. ఈ క్యాంపుల ప్రధాన ఉద్దేశం పీవీటీజీ కమ్యూనిటీలలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కల్పించటం, 100 శాతం నమోదుతో ఆధార్ సంతృప్తి స్థాయికి తీసుకురావడమే. ఈ క్యాంపులో చింతూరు, యటపాక, కునవరం, వీ.ఆర్.పురం మండలాల్లోని గ్రామాలకు చెందిన ఆధార్ లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ మరియ ఆధార్ అప్డేట్ సేవలు వంటి సేవలు ఈ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి."సూచించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గారు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బందికి సమన్వయం బాధ్యతలు అప్పగించబడినట్లు తెలిపారు. వారు గ్రామస్తులకు ఈ క్యాంపుల గురించి అవగాహన కలిపించి, ఆధార్ లేని వారు తప్పక క్యాంపుకు హాజరుకావలసిందిగా సూచించారు. ఆధార్ లేని వారు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలు మరియు అవసరమైన ఆధారాలు క్యాంప్‌కు తీసుకురావలసి ఉంటుంది. ఈ క్యాంప్‌కి హాజరయ్యే ప్రతి ఒక పివిటిజి వారు డొమెసైల్ ప్రూఫ్ మరియు ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలి దరఖాస్తు ఫారాలు ఐటిడిఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. మరియు ఇటీవల PM JANMAN, ప్రాధాన్య గిరిజన అభివృద్ధి కార్యక్రమాల కింద ఆధార్ ఉండటం అవసరమైనదిగా ప్రభుత్వం నొక్కి చెబుతోందని, అందువల్ల ఆధార్ లేకపోవడం వల్ల పలు పథకాలకు దూరంగా ఉన్న గిరిజన కుటుంబాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ అపూర్వ భరత్ గారు ఐ ఏ ఎస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంఘ సంస్కర్తలు సహకరించాలని కోరడమైనది. ఈ మేగా క్యాంపులకు అవసరమైన సమన్వయం మరియు పర్యవేక్షణ బాధ్యతలను ఐటిడిఏ అధికారులు మరియు పిఎంయు సిబ్బంది నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపులు ప్రజలందరికీ ఉపయోగపడేలా, అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఎల్కతుర్తి కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ మైదానంలో సెలక్షన్స్.

- తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూల్ 2025%-%2026, సంవత్సరానికి 4 తరగతికి సెలక్షన్స్
- జిల్లా కమ్యూనిటీ మొబిలేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి
- మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ





**జనసముద్రం న్యూస్ 21,ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ పొందుటకు 4వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు మండల స్థాయిలో కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ మైదానంలో సెలక్షన్స్ జరిగినవి.ఇట్టి కార్యక్రమానికి హాజరైన జిల్లా కమ్యూనిటీ మొబిలేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు సెలెక్ట్ అయిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే సెలక్షన్స్ కు అర్హత పొంది క్రీడా పాఠశాలలో అడ్మిషన్ పొందాలని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ

ప్రతి పాఠశాలలోవ్యాయామ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు యోగ లాంటివి నేర్పించి వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల లో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలురు 10 మంది బాలికలు మొత్తం 20 మంది విద్యార్థులను ఈ రోజు ఎంపిక చేసి జిల్లా స్థాయి సెలక్షన్స్ కు పంపడం జరిగింది అని తెలిపారు.

ఆ తదుపరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల దామర లో సామూహిక వన మహోత్సవం కార్యక్రమం సీ.యం.ఒ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మొక్కలను విధిగా పెంచే బాధ్యత వాటిని రక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని ప్రతి పాఠశాల పచ్చదనంతో ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుమారు 100 మొక్కలు నాటిన పాఠశాలఅమ్మఆదర్శకమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరైన అధికారులు అందరూ పాల్గొని నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేయుచున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు రాముడు ప్రేమ్ ప్రసాద్ సుధాకర్ దివ్య స్వరూప శ్రీకాంత్ ఉపాధ్యాయులు తిరుపతి హరికృష్ణ శ్రీనివాస్ ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎలక్షన్ లో కాషాయ జండా ఎగురుతుంది

## బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు

**జనసముద్రం న్యూస్ జూన్ 21 హుజురాబాద్**

బిజెపి హుజురాబాద్ పట్టణ శక్తి కేంద్ర ఇన్చార్జ్ యాళ్ల సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పర్చిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు.

వారు మాట్లాడుతూ వికసిత్ భారత్, సేవా సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ అద్భుత నాయకత్వంలో ప్రతి సవాల్ ని ధైర్యంగా ఎదుర్కొని, ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్నప్పటికీ భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.

ఈ దేశం సురక్షితం సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు.

ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత జవాన్లు వీరోచితంగా పోరాడి మన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి దేశ గౌరవాన్ని పెంచారన్నారు. ఈ దేశంలో స్వదేశీ పరిజ్ఞానం తో తయారుచేసిన ఆకాష్ బ్రహ్మోస్ క్షిపనిలుభారతజవాన్లుసమర్థవంతంగాఉపయోగించారన్నారు.రక్షణఎగుమతులు34రెట్లుపెరిగాయన్నారు.

దేశం మొత్తం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేలా దిశగా తాటిపైకి ముందుకు సాగుతుందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుందని ఇది కేవలం నరేంద్ర మోడీ కల మాత్రమే కాదని 140 కోట్ల



ప్రజల ఆశల ప్రతి బింబం అన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా 81 కోట్ల ప్రజలందరికీ ఉచిత రేషన్ స్వచ్ భారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, ఉజ్వల యోజన, రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధి ఇప్పటివరకు 3.7 లక్షల కోట్లు రైతుల ఖాతాలోకి పంపిణీ. ఆయుష్మాన్ భారత్ ద్వారా 55 కోట్ల మందికి ఉచిత వైద్యం, అగ్నిపత్పథకంద్వారాయువతకునూతన అవకాశాలు కల్పిస్తున్నారన్నారు.ఇలా అనేక పథకాలు తీసుకొచ్చి పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో 10వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను 4 స్థానానికి నరేంద్ర మోడీ తీసుకువచ్చారన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర దేశాల మీద ఆధారపడే భారత్ ఇప్పుడు ప్రపంచానికి పరిష్కారాలు అందిస్తుందన్నారు.కరోనా సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించి భారత శక్తి సామర్థ్యాన్ని చూపించిందన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపడితే దాదాపు 170 దేశాలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ప్రస్తుతం 190 దేశాలకు పైగా యోగాను అంతర్జాతీయ యోగా దినోత్సవం గా నిర్వహిస్తున్నాయి. దీనికి నరేంద్ర మోడీ గారి ఎనలేని కృషి ఉందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. ప్రజలంతా బిజెపికి అండగా ఉంటున్నారని,రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎలక్షన్లో కచ్చితంగా భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని నాయకులు కార్యకర్తలను కోరారు.

ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జి యాళ్ళ సంజీవ్ రెడ్డి,బూత్ అధ్యక్షులు పల్లె వీరయ్య,బొడ్డు మహేష్ నాయకులు పదారి కొంరయ్య,యాళ్ల మల్లారెడ్డి,వేముల హృతిక్,దోరి ఐలయ్య,బోరగాల అజయ్,పిల్లి రాజు,యాళ్ల రాజిరెడ్డి,మార్క మొగిలి, పిల్లి చంద్ర మొగిలి, యాళ్ల రాజు , గోస్కుల పోచలు ,మునిరాజం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం తో షెడ్యూల్ చట్టాలను కలరాయవద్దు

- భూభారతి పేరుతో గిరిజనేతరుల అక్రమాలు ఆపాలి
- పేసా చట్టానికి లోబడి భూభారతి చట్టాన్ని అమలు చేయాలి
- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

**జనసముద్రం వెంకటాపురం జూన్ 21:**

భూ భారతి గ్రామసభల్లో రెవిన్యూ అధికారులు గిరిజనేతరుల దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించాలని,భూభారతి చట్టం తో షెడ్యూల్ చట్టాలను అధికారులు కాలరాయవద్దని, గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు.శుక్రవారం నాడు మీడియా ముఖంగా ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూములపై గిరిజనేతలకు హక్కు కల్పించవద్దని, ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు కాపాడాలని సూచించారు. అలాగే షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అవుతున్నాయని, అలాంటి భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని, గిరిజనేతరుల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్ట పరిధిలోని ముందుకు పోవాలని సూచించారు,గత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో సాదాభాయి నామ పేరుతో పార్లమెంట్ చట్టం మరియు 1/70 చట్టం ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియాలో 40 సంవత్సరాలుగా గిరిజనేతలకు కానీ పట్టాలు గత ప్రభుత్వం హయాంలో అయ్యాయని గుర్తు చేశారు. వెంకటాపురం మండల వ్యాప్తంగా గిరిజనేతరుల నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించాలని, షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలనీ కోరినారు.1/59,1/70, చట్టాలు అమల్లోకి వచ్చాక



వలస గిరిజనేతరులు వేలాది ఎకరాల భూములు కబ్జా చేసారని అన్నారు.

అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని సూచించారు.రాజ్యాంగ బద్ధత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ భూములు వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని,ఆ భూముల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు చట్టపరిధిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు.

# నిధులు కేటాయించినా రంగథాముని చెరువు అభివృద్ధి లో జాప్యం ఎందుకు.. ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 21**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు... ముందుగా కాముని చెరువు సుందరీకరణ పనులను స్వయంగా పరిశీలించి అవసరమైతే హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని సేకరించిఅత్యంతసుంద రీకరణంగా తీర్చిదిద్దాలని...

కబ్జా అవుతున్న స్థలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.. అలాగే బతుకమ్మ కుంటలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. అనంతరం రంగదాముని (ఐడియల్) చెరువు వద్ద ఆ ప్రాంతాన్ని అంతటినీ పరిశీలించి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి సుందరీకరణ పనులు చేపట్టామని ఇందులో భాగంగానే ఇప్పటికే అత్యంత సుందరంగా కొంత ప్రాంతాన్ని తీర్చిదిద్దామని దాన్ని కూడా కనీసం పట్టించుకున్న పాపాన పోవట్లేదని..

ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మీనమేషాలు



లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అలాగే మిగిలిన అసంపూర్తిగా ఉన్న పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలోకాంగ్రెస్ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.. అనంతరం వివేక్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యుల అందించిన వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలనుసంబంధితఅధికారులకు అందించారు.

శక్తి నగర్, హబీబ్ నగర్, రోడ్ నెంబర్ వన్ వద్ద త్వరలోనే డ్రైనేజ్ సమస్య పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు... సేవాలాల్ నగర్ లోని సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు...ఈ నేపద్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మాట్లాడుతూ బాలాజీ నగర్ లో నూతన ధోబీ ఘాట్ కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ..అలాగే వీధిలైట్లు ఒక నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.. అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిధులు కొరత ఉంటే తనకు తెలపాలని ఆదేశాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాలు బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ,అన్ని విభాగాల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

# పర్యావరణ విద్య విధానంలో విద్యచే విత్తన సేకరణ





**జనసముద్రం న్యూస్ కొత్తగూడ (జూన్ 21)**

కొత్తగూడ మండలంలోని ఓటాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నేరేడు పండ్ల గింజలు సేకరించిన విద్యార్థిని విద్యార్థులు పద్మశ్రీ వన జీవి రామయ్య గారిని స్ఫూర్తి గా తీసుకోని, పర్యావరణ విద్యలో భాగంగా ఈరోజు ఓటాయి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులచే"విత్తన సేకరణ "అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించనైనది. ఇందులో భాగంగా ఓటాయి గ్రామం లోని నేరేడు (జిన్న )చెట్ల వనానికి విద్యార్థులను తీసుకొని వెళ్లి నేరేడు పండ్ల గింజలను సేకరించనైనది. వీటిని కొన్ని రోజులు ఆ రుబయట ఆరబెట్టి బంక మట్టి సేకరించి ఆ గింజలతో కలిపి సీడ్ బాల్స్ తయారు చేసి సమీపంలోనిబీ డు వారినా, బంజరు, బోడు ప్రాంతాలలో చల్లినట్లయితే కొత్త నేరేడు మొక్కలు మోలుస్తాయని తద్వారా చెట్లు పెరిగి అడవులు తయారు అవుతాయని విద్యార్థులకు వివరించనైనది.

ఈ సృష్టిలో గాలి, నీరు అలాగే ప్రతి జీవి తమకు తెలియకుండానే విత్తన వ్యాప్తికి కారణమైనప్పుడు ఇంతటి సుఖ, సౌకర్యావంతమైన జీవనాన్ని గడిపే ఆధునిక మానవుడు విత్తనాలను, వివిధ రకాల పండ్ల గింజలను సేకరించి వ్యాప్తి చేసి కొత్త మొక్కలను పెంచి అడవుల పెంపకానికి దోహద పడాలని వన ప్రేమి ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మం లో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అజ్మీర కోటేశ్వర్, భూక్యా.దశరథ్ కుమార్, ఇస్లావత్ రాజు, భూక్యా. రమేష్, ధనుసరి సుధాకర్,రావుల రమ, పినబోయిన శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.21)జనసముద్రం న్యూస్**

ఆలేరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్ఎన్ గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ ప్రారంభించిన



- కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్
- తాజా మాజీ వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య

**జనసముద్రం న్యూస్ జూన్ 21**

గంగారం మండలం లోని భావురుగొండ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు చూచనల తో గురువారం రోజు 20-6-2025 న వజ్జ అమల W వీరాస్వామి ల ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజ ప్రారంభించిన గంగారం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ తాజా మాజీ వైస్ ఎంపీపీ వీరభద్ర పోతయ్య మాజీ సర్పంచి ఈసం సమ్మయ్య లు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముడిగ పోతయ్య. వజ్జ సారయ్య ఈసం సమ్మయ్య. మేడ వినోద ఈసంశ్యామల.గ్రామకమిటీ సభ్యులు యూత్ నాయకులు గ్రామంలోనికాంగ్రెస్పార్టీజిల్లామండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.21) జనసముద్రం న్యూస్**



బీబీనగర్మండలకేంద్రంలోతెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది

.ఈ కార్యక్రమంలో బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,మాజీ వార్ సభ్యులు బెండ ప్రవీణ్,సామల వేణు,టంటం రఘు,మంగ లింగేష్,నెల్లుట్ల శ్రీశైలం,టంటం రాఘవేంద్ర,గోరుకంటి నరేష్ కుమార్,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,పంజాల శ్రీనివాస్ గౌడ్,పంజాల వేణు గౌడ్,గోరుకంటి మహేష్,పొట్ట శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్య కొరకై భూభారతి జగిత్యాల రూరల్ ఎమ్మార్వో






**జగిత్యాల జిల్లా ప్రతినిధి**
**జూన్ 21 జనసముద్రం న్యూస్**

జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామములో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సు గ్రామములో గల రైతుల నుండి భూ సమస్యలపై మిస్సింగ్ సర్వే నెం, విస్తీర్ణం సవరణ పట్టాదారు, తండ్రి పేరు సవరణ, పెండింగ్ మ్యుటేషన్, పెండింగ్ విరాసత్ మరియు సాదాబైనామ ద్వారా కొనుగోలు చేసి పట్టా మార్పిడి చేసుకోలేక పోయిన రైతుల నుండి అర్జీలు స్వీకరించడం జరిగినది.

కార్యక్రమం అనంతరం దరఖాస్తుల వివరములు జగిత్యాల రూరల్ మండలం గ్రామ రెవిన్యూ సదస్సు భూ భారతి ద్వారా దరఖాస్తు లు 2246 స్వీకరించడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు.

ఈకార్యక్రమంలోటీంలీడర్తహసీల్దార్ శ్రీనివాస్,గిర్దావర్, భూమయ్య, శంషోద్దీన్, సీనియర్ సహాయకులు గంగారాం,జూనియర్సహాయకులునిరంజన్, రాజేందర్, భాస్కర్, గంగరాజం, సల్మాన్,రషీద్, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సోము రమేష్ కురుమ జన్మదిన వేడుకలు

## -శ్రీ లింగ బసవేశ్వర స్వామిని దర్శించుకున్న సోము రమేష్ కురుమ

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.21) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ వారి జన్మదినం సందర్భంగా పడమటి సోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారి రామ్ సింగ్ చేతుల మీదగా సోము రమేష్ కురుమను శాలువాతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బింగి ఐలయ్య,మధు కుమార్,సంతోష్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాం : తహశీల్దార్ గొంది గోపాలక్రిష్ణ.




**జనసముద్రం న్యూస్, పినపాక, జూన్ 21.**

ప్రజాసంబంధిత భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టం అమలు చేయనున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి పినపాక మండలంలో మండలంలో నిర్వహించిన భూభారతి సదస్సులపై పినపాక రెవిన్యూ తహశీల్దార్ గొంది గోపాలక్రిష్ణ ను వివరణ కోరగా మండలంలోని 23 గ్రామపంచాయతీలలో జూన్ 3 - 19 వరకు భూభారతి సదస్సులు నిర్వహించామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకున్నట్లు తెలిపారు. వారసత్వ భూములు, మ్యుటేషన్, ఆర్ వోఆర్ లో మార్పులు - చేర్పులు, నిషేధితభూములు, సాదాబైనామాలు మరియు తదితరాలకు సంబంధించి మండల వ్యాప్తంగా 4,377 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను డిజిటల్ రూపంలో నమోదుచేసిన అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారం చేస్తామన్నారు.

# అభివృద్ధి చేస్తున్న పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 21**

కూకట్పల్లి కేపీహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 9వ ఫేస్ లోని రెండున్నర ఎకరాల స్థలంలో అభివృద్ధి చేస్తున్న పార్కు పనులను శుక్రవారం నాడు పరిశీలించారు ..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ . ఆనాటి మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో ఈ పార్కును అభివృద్ధి చేసేందుకు సంకల్పించుకున్నామని.. ఇందులో భాగంగానే అత్యంత సుందరంగా తీర్చిదిద్ది పార్కును ప్రజలకు అందిస్తామని తెలిపారు.. ఈ సందర్భంగా త్వరగా పార్కు పనులు పూర్తయ్యేటట్లు చూడాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు..

ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ. ఏ ఈ జీవన్ రెడ్డి, హనుమంతరావు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గాయల పాలైన సుధాకర్ గౌడ్



**జగిత్యాల జూన్ 21జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**

జగిత్యాల రూరల్ మండలం లోని కన్నాపుర్ గ్రామ వాసి అయిన మెరుగు సుధాకర్ గౌడ్ తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టు పై నుండి పడడం జరిగింది.గాయల పాలైన సుధాకర్ గౌడ్ ను హుటాహుటిన గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకేలడం జరిగింది.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గోడిశెల రాజేశం గౌడ్



**జూన్ 21జనసముద్రం న్యూస్**

మాజీ మంత్రి,సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఇటీవల తీవ్ర జ్వరంతో బాధపడిన అనంతరం ప్రస్తుతంపూర్తిగా కోలుకుంటున్న విషయం ఆనంద దాయకం.

ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి,తెలంగాణ రాష్ట్ర మొదటి మాజీ ఆర్థిక సంఘం చైర్మన్ శ్రీ రాజేశం గౌడ్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా హైదరాబాదులోని హరీష్ రావు నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి ఆరోగ్య పరిస్థితేలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా రాజేశం గౌడ్ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు హరీష్ రావుఎంతో శ్రమించిన నాయకులు. ఆయన త్వరితంగా కోలుకోవడం సంతోషదాయకం" అని పేర్కొన్నారు. సమాజ సేవలో మరింత చురుకుగా కొనసాగాలని, ప్రజలకుఆరోగ్యసేవల్లో స్ఫూర్తిదాయకమైన నాయకుడిగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# నేను అండగా ఉంటా..ఎమ్మెల్యే మురళీ నాయక్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 21**

మహబూబాబాద్ మండలం నేతాజీ తండా వద్ద లారీ ఢీకొన్న ప్రమాదం లో గాయపడి ,హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను ఎమ్మెల్యే మురళీ నాయక్ పరామర్శించారు.

గాయపడిన గూగులోత్ శంకర్ ,భూక్యా శ్రీనివాస్ కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.

శంకర్ అనే వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో వెంటిలేషన్ పై చికిత్స పొందుతుడగా బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు.

బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి పేదలకు గొప్ప వరం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.21) జనసముద్రం న్యూస్**

కాప్రా సర్కిల్ మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ లోని న్యూ నరసింహనగర్ కాలనీకి చెందిన నిరుపేద అనారోగ్య బాధితురాలు దిద్దిగ రేణుక కి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన 30,000 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం**
**జూన్ 21 మెదక్ జిల్లా**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం చిన్న శంకరంపేట మండలం మదూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు ఉన్నాయని, దుస్తుల రాని పాఠశాలకు మరో వారం రోజుల్లో ఏకరూప దుస్తులు అందుతాయని అన్నారు.

# భారతీయ జనతా పార్టీ 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన,పనితీరుపై అర్బన్ కాలనీ వద్ద " రచ్చబండ "

**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:**

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరామ్ గారి ఆధ్వర్యంలో 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన,పనితీరుపై అర్బన్ కాలనీ వద్ద " రచ్చబండ " కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమా కన్వీనర్ దుర్గా పతి లక్ష్మీనారాయణ , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పాలన భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల్లో సీఎంలు పాలన కొనసాగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారు అని , కేవలం అధికార దాహం తప్ప ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు అధిక ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు అని ప్రజలు ఇప్పటికైనా మేల్కొని వచ్చే ఎన్నికలలో తమ ఓటుతో సరైన విధంగా ఉపయోగించుకొని అధికారం కాదు






అభివృద్ధిముఖ్యంగా ఆలోచించే భాజపా కార్యకర్తలను గెలిపించాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ గారు, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి గారు, పాదరాజు ఉమా శంకర్ రావు గారు, కౌన్సిల్ సభ్యులు కోళ్ల బిక్షపతి,కౌన్సిలర్లు బోర్ర రాకేష్, జనగాం కవిత నరసింహ చారి, మేడి కోటేష్, నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం ,ఆకుతోట రామకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, కార్యదర్శులు ఇండ్ల సత్యవతి, గుల్లన తిరుమలేష్, కొలిచెలిమ మల్లికార్జున్, తాదూరి బాల శంకర్, మంగు నరసింహారావు, ఎర్రబెల్లి నాగరాజు, వార్డు సభ్యులు ప్రభాకర్, వీరేష్ ,రాజు, నాగాచారి, నాగరాజు,స్థానికమహిళలు,తంగళ్ళపల్లి గిరిధరాచారి, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, తుమ్మల నగేష్ , పృధ్వి,రావుల సంతు, అజయ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## బూడిద ట్రాక్టర్ బోల్తా - డ్రైవర్ మృతి

- కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తరలింపు
- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న.

**జనసముద్రం న్యూస్, పినపాక, జూన్ 21.**

బీటీపీఎస్ బూడిదను తరలిస్తూ ఉన్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆదివాసి ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారంపినపాక మండలం,బోటిగూడెం పంచాయతీ, మారేడుగూడెం కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మాడే రామారావు (48) శుక్రవారం ఉదయం బిటి పిఎస్ ఉప్పాక బూడిద చెరువు నుంచి ట్రాక్టర్ లో బూడిద బస్తాలను తరలిస్తు ఉండగా బూడిద చెరువు కట్టపై అదుపుతప్పి పల్టీ కొట్టింది.ఈ క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ మాడే రామారావు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య నర్సింహ రత్నం, కూతురు సమీరా ఉన్నారు.ఏడుళ్ల బయ్యారం పోలీసులు కేసు నమోదు





చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం రామారావు మృతదేహాన్ని మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు. రామారావు మృతితో మారేడు గూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కూతురు రోదిస్తున్న తీరు చూపరులను, గ్రామస్తులను కంటతడి పెట్టించింది. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం, బీ టీ పీ ఏస్ యాజమాన్యం ఆదుకోవాలని మారేడు గూడెం గ్రామస్తులు,ఆదివాసి సంఘాల నాయకులు కోరారు.

**మృతుల కుటుంబానికి న్యాయం చేయాలి : సిపిఎం నిమ్మల వెంకన్న.**

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ రామారావు మృతి చెందడం బాధాకరమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. బి టి పి ఎస్ యాజమాన్యం మృతుని కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ప్లాంట్ యాజమాన్యం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో బీటీపీఎస్ ప్రమాదంలో కార్మికుడు చనిపోతే 15 లక్షల రూపాయలు నష్టపరిహారంఅందజేశారని,ఇప్పుడుకూడాప్రమాదం లో మృతి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని తెలియజేశారు.

# రాష్ట్ర రెవెన్యూ&గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి.

**జనసముద్రం న్యూస్ జూన్ 21**

బయ్యారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోవిలేకర్లసమావేశంనిర్వహించడంజరిగింది. ఈ సమావేశంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ శ్రీ మూల మధుకర్ రెడ్డి మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య కలిసి మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు శ్రీ గౌరవం కనకయ్య ఆధ్వర్యంలో రేపు మధ్యాహ్న 2:00 గంటలకు మన రాష్ట్ర రెవిన్యూ& గృవా నిర్మాణ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి బయ్యారం మండలంలో పర్యటించిపలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



చేయనున్నారు. వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు గౌరవ శ్రీ పోరిక బలరాం నాయక్ ఇతర నాయకులందరూ పాల్గొననున్నారు. కాబట్టిమండలంలోఉండబడేప్రజలందరూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, యూత్ మండల అధ్యక్షుడు నాగరాజు,కోయగూడెం గ్రామ అధ్యక్షులు బానోత్ లింగ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిరేవెంకట్,ఏనుగులరాంరెడ్డి,మేఘాచారీతదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.21)**

జనసముద్రం న్యూస్ ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి



లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు,స్టడీమెటీరియల్స్,ప్లేట్లు,అందజేశారు.అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నోచేపడతామనిరాగిడిలక్ష్మారెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జిల్లా.21)**
**జనసముద్రం న్యూస్ చర్లపల్లి:-**

ఖైరతాబాద్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డిని శుక్రవారం రోజున మర్యాదపూర్వకగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టా లో ప్రధాన సమస్య వాటర్ బిల్ అధికంగా వస్తుంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వాటర్ బిల్ అధికంగా వస్తుంది అని దానికి తోడు ఇంట్రెస్ట్ కూడా వేయడంతో రూ.7,45,240 /-రూపాయలు వచ్చింది అని తెలియజేయగా వెంటనే స్పందించిన ఎండీ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,మోడీ విస్టా మాజీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,వీర బ్రమ్మా చారి,కృష్ణ రావు,నర్ర వీర భద్ర రావు,భాస్కర్,భరణీ తదితరులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**-ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ**

**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 21:**
తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణవర్కింగ్‌జర్నలిస్ట్స్‌ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తేరాష్ట్రవ్యాపితఆందోళనతప్పదనిఆయనహెచ్చరించారు. శుక్రవారం మంచిర్యాలలోని నస్పూర్ సీసీసీ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది.
ఈమహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోనిజర్నలిస్టులసంక్షేమంకోసంపాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికిమరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ...రాష్ట్రంలోనివర్కింగ్‌జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ...
జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు శంకర్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు యూసుఫ్, జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో- కన్వీనర్లు వెంకట స్వామి





**మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక**
తెలంగాణవర్కింగ్‌జర్నలిస్ట్స్‌ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కైంది.అధ్యక్షుడుగా మిట్టపల్లి మధు(సూర్య), ఉపాధ్యక్షుడుగావెంకటస్వామి(ప్రజాపాలన),కార్యదర్శిగా గడ్డం సత్యంగౌడ్(నేటిధాత్రి), సంయుక్త కార్యదర్శులుగా నేరెళ్ళ నరేష్ గౌడ్, నరేందర్, సుమన్,రవి, కొంక రవికుమార్ (దిశ), సునార్కర్ రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఏ హఫీజ్, ఇప్ప సురేష్, సందలేని నర్సయ్య, సదానందం, శ్రీనివాస్,కోశాధికారి గా సబ్బని భాస్కర్,కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుల్తాన్, ఎస్. మల్లేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శానగొండ శ్రీనాథ్ ఎన్నిక్కైనట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన కృషి - ఎమ్మెల్యే కుంభం
## ఎహెచ్ఎండిఏ నిధులు 7.9 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.21) జనసముద్రం న్యూస్:**
భూధాన్ పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.స్థానిక నగరపాలక సంఘ పరిధిలో హెచ్ఎం డిఏ నిధులు 7.9 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుక్రవారం రోజున శంకుస్థాపనలు చేశారు.చెరువు కట్ట వెడల్పు పనులను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.
ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిష్ నర్ అంజన్ రెడ్డి,భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజి రెడ్డి,స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,



కాంగ్రెస్ నేతలు సామ మధుసూదన్‌రెడ్డి, రాఘవరెడ్డి,తడక వెంకటేష్,రమేష్,పాక మల్లేష్ యాదవ్,భారత లవ కుమార్,మర్రి నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,అంజయ్య గౌడ్,జగన్ రెడ్డి,టి.శ్రీనివాస్, జి.రమేష్,ఫకీర్‌మల్లారెడ్డి,కే.స్వామి,కుమార్,శ్రీశైలం, ప్రకాష్ రెడ్డి,మెరుగు శశికళ,భోగ భానుమతి, మోటేరజిత,గుర్రంహేమలతతదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యం సతీమణి స్వర్గీయ రూపాదేవి ప్రథమ వర్ధంతి

**- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూపాదేవి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు**
**- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్) జూన్ 21:**
చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాల వేసిఘన నివాళులు అర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందు, గుర్రం నీరజ భూంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఒళ్లల కృష్ణాహరి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,, గుర్రం రమేష్, కదారి శంకర్,మునిగలసుధాకర్, తొడేటి డేవిడ్, మావురపు రాములు, దుస కైలాషపతి, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, పతిపాక నరేష్, జక్కుల అనిల్, చుప్పా శ్రీనివాస్,చిలుక సంజీవ్, గుంటి స్వరూప,గ్రామ శాఖ అధ్యక్షులు, సత్తు శ్రీనివాస్, గన్ను సంజీవరెడ్డి, గడమల్ల గంగారం, జడిరాజు, మచ్చ రమేష్, రవీందర్ రెడ్డి, అనుమాండ్ల సత్యం, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, పాలురి ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, ఎలుగు రాజేందర్, కలెపెల్లి అజయ్ బాబు, బండారి రాజేష్, చాంద్ పాషా, రజాక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సబ్సిడీ ద్వారా వరి విత్తనాలు పంపిణీ చేసిన సర్పంచ్ తుర్రం రమాదేవి

**జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్,తేది జూన్ 21**
అల్లూరిసీతారామజిల్లా,రంపచోడవరంనియోజకవర్గం,దేవీ పట్నం మండలం,దేవారం గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ఆదివాసీ గిరిజన రైతులకు సబ్సిడీ ద్వారా వరి విత్తనాలు పంపిణీ చేయటం జరిగిందని దేవారం గ్రామపంచాయితీసర్పంచ్‌తుర్రంరమాదేవీ తెలిపారు. ప్రతిఒక్కరైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులందరికీ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో శరభ వరం,దేవారం ఎంపిటిసి సభ్యులు, వైఎస్ఆర్సీపీ యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర,టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ముంద్రు మధుసూధన్ రావు,ఇందుకూరు పేట సొసైటి మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర,వార్డ్ నెంబరు కలుం వెంకన్న దొర,తెల్లం కామన్న దొర,తిక్కిశెట్టి సత్య నారాయణ,కొమరం వెంకట రమణ,షేక్‌సత్తార్,కారంగోపి,తుర్రం భీముడు, తుర్రం రామ స్వామి దొర,చవలం శివ దొర, కొమరం రామకృష్ణ దొర,మడకం మోహన్ రావు దొర,తుర్రం నర్సయ్యమ్మ,కారం సత్య నారాయణ దొర,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం





**జనసముద్రం న్యూస్ భీమారం జూన్ 21:**
భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ పై భీమారం ఎస్సై కే. శ్వేత అవగాహన కల్పించారు,
భీమారం ఎస్సై కే శ్వేత పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలకు వచ్చేటప్పుడు ప్రతి విద్యార్థి జాగ్రత్తగా రావాలని, రోడ్డు దాటేటప్పుడు వాహనాలను గమనించాలని ట్రాఫిక్ నియమనిబంధనలపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని, విద్యార్థులు చిన్నప్పటినుండే శ్రమ శీలత ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించే విధంగా అలవాటు చేసుకోవాలని అన్నారు

# నూతన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన కొట్టి సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్. 21) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ గ్రామానికి చెందిన శివ కుమార్ విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన నాయకులు కొట్టి సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజీ వార్డు సభ్యులు పెద్దోళ్ల శ్యామ్,నాయకులుకాసులనరేష్,కొలిచెలిమేమల్లేష్,సందీప్ ,మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న జడల ఫౌండేషన్ చైర్మన్ జడల యశీల్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.21) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామానికి చెందిన వరికుప్పల విజయ మరియు వారి తల్లికి ఇటీవలే రోడ్డు ప్రమాదం జరిగినది.వారి కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు,జడల ఫౌండేషన్ చైర్మన్ యశీల్ గౌడ్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి తలబోయిన నిఖిల్ యాదవ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండీ.ఉస్మాన్,తాజామాజీ వార్డ్ సభ్యులు ఆకుల పద్మ బసవయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ ధర్మకర్త గోరుకంటి ముత్యాలు,బీబీనగర్ మండల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బద్దం సురేష్,బిఆర్ఎస్ యూత్ నాయకులు గోరుకంటి వేణు,కొమ్మగోని అరుణ్ గౌడ్,నరేష్,జంగయ్య యాదవ్,సురేష్,తరుణ్ యాదవ్,చింటూ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి గుడాలల్లో ప్రభుత్వ పథకాలపై అధికారుల అవగాహన సందస్సు

## గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల సహాయపడాలి

**జనసముద్రం న్యూస్ జూన్ 21,**
**(ఖానాపూర్ నియోజక వర్గం)**

ఖానాపూర్నియోజకవర్గంలోనిజన్నారంమండలంలో నిగిరిజన గ్రామాలై నటువంటి కొత్తపేట్ కొలంగూడ వివిధ గిరిజన గ్రామాలలో ప్రభుత్వాధికారులు గిరిజనుల అభివృద్ధి పై అవగాహన సందస్సు నిర్వహించారు

గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం పిఎం జన్ మన్ ప్రదానమంతి జనజాతి అదివాసి నాయిమహా అభియాన్ ధర్థి అభజన్ బగిధరి అభియాన్ పథక అనగాహన లబ్ది పరిపూరూణ శిబిరాన్ని శుక్రవారం జన్నారం మండలంలోని కొల్లంగుడా, కొత్తపేట నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్, మంచిర్యాల జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి బండ జీవరత్నం మాట్లాడుతూ ఆసాధ్యం కాని ప్రాంతాలో నివసీస్తున్న




విరుపేర గింజనులకు పక్కా గృహాలు, రోడ్లు, నీటి సౌకర్యం ఆరోస్యం. టెలి కమ్యునికేషన్, విద్యాత్తు వంటి సౌకర్యాలు, కల్పించుట కొరకు పివిటిసిక్స్ గిరిజనులకు అవగహన కల్గించిన్నెలని ఈ కార్యక్రమము గురించి జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, జిల్లా గిరిజన క్రీడల అభిష్టుద్ది అధికారి బండ జీవరత్నం కేంద్ర ప్రభుత్వం నూతనం తీసుకోచ్చిన ప్రధాన మంత్ర జనాజాతయ గ్రామీణ ఉత్కల్సి అభియాన్ పథకంతో గిరిజనుల అభివృద్ధికి బాటలు వేయవచ్చని తెలిపారు.

ఈకార్యక్రమంలోరాయకుంట,కొత్తగూడ,కొలాంగుడా, గ్రామస్థులు పాల్గొన్నారు. వారికి అవసరమైన ఆధార్ కార్డు, ఆయుష్మాన్, ఆరోగ్యశ్రీ కార్డు, కుల దృవీకరణ పత్రం, కిసిన్ క్రెడిట్ కార్డ్, విద్యాత్, విద్య, భూసమస్యలపై ఆర్జీ పత్రాలు స్వీకరించనైనది. ఈ కార్యక్రమంలో నాసాని రామేష్ చంగర్, హెడీ మాస్టర్, రఘునాథం, స్వేర్ డాక్టర్ ఉమా శ్రీ, వైద్యాధికాణిభారత్ క్యాస్ మనోజర్ నారేష్, రవీందర్ బ్యాంక్ కన్సిలర్, బిక్కు, సులోచన, ఉపాద్యాయులు, ఎం పిఓ భీమ్రావు, పంచాయతీ కార్యదర్శి పివి టిజి సూపర్ వైజర్ ముత్తు, తుడప ఆనందరావు, ఆత్రం బొజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు,ముగ్గురికి గాయాలు

**జనసముద్రం న్యూస్ జూన్ 21: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిలోని ఈద్గా ప్రాంతంలో విద్యుత్ స్తంభాన్ని కారుఢీ కొట్టిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.

వివరాల్లోకెళ్తే శ్రీశైలం నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న డబ్ల్యూబి 26 బియు 4971 నెంబర్ గల బలెనో కారు మధ్యాహ్నం 4-00 గంటల సమయంలో లెవెన్ కె.వి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు పల్టీ కొట్టి,స్తంభం విరిగిపడింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది,కారులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నట్లు వారిలో ఇద్దరు




మహిళలలు ఒక పురుషునికి తీవ్ర గాయలు కావడంతో స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో కల్వకుర్తి ఆసుపత్రికికి తరలించారు.



కార్ లోని వ్యక్తులు హైదరాబాదులోని బండ్లగూడ నివాసులుగా సమాచారం.ప్రమాదం కారణంగా గ్రామంలో తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడింది.




# ఈనెల 30న ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 21**

ఒంటిమిట్ట జడ్పిటిసి ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామా చేయడంతో ఏర్పడిన ఖాళీ నీ భర్తీ చేయడానికి ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు ఈనెల 30తేదీన ఎన్నికలజరపడానిక ఎన్నికల కమిషన్ సమాయత్తం అయింది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను కమిషన్ ఆదేశించింది

# మాచర్ల తాసిల్దార్ ఆఫీస్ నందు రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన తాసిల్దార్ కిరణ్ కుమార్

**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 21.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల మండలం నందు మాచర్ల తాసిల్దార్ ఆఫీస్ నందు రెవెన్యూ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం నాడు నిర్వహించారు. జూన్ 20 నాడు రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాలు పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తాసిల్దార్ కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశాల మేరకు మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించటం జరిగింది.

ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన రెవిన్యూ అధికారులను ఘనంగా సన్మానం కార్యక్రమాలు




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రెవిన్యూ సిబ్బందిఇతరఅధికారులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిప్పర్తి పోలీస్ స్టేషన్ నూతన SHO గా వి.శంకర్ బాధ్యతలు స్వీకరణ



**జనసముద్రం న్యూస్ నల్గొండ. తిప్పర్తి మండలం .జూన్ 21**

ఇప్పటివరకు తిప్పర్తి ఎస్సైగా పనిచేసిన సాయి ప్రశాంత్ హాలియాకు బదిలీ...ఈ సందర్భంగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శంకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణకోసంనిరంతరం కృషి చేస్తానని అన్నారు...

తిప్పర్తిమండలపరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించి మండలాన్ని శాంతి పరిరక్షణలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంచేందుకు తోడ్పడాలని సూచించారు.

# భూసమస్యల పరిష్కారానికి వీఆర్వోలే కీలకం.

## విధులు సక్రమంగా నిర్వహించండి అర్బన్ ఎమ్మార్వో సురేష్ బాబు

**తిరుపతి,జనసముద్రం న్యూస్ ,జూన్ 21.**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి వీఆర్వో లే కీలకమని, ఏ సమస్య ఎదురైనా తక్షణం స్పందించాలని తిరుపతి అర్బన్ మండల ఎంఆర్ఓ సురేష్ బాబు వీఆర్వోలకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన రెవెన్యూ డే సెలబ్రేషన్స్ సందర్భంగాఆయనవీఆర్వోలనుఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దిన జనాభివృద్ధి చెందుతున్న తరుణంలో మెయిల్స్ వాట్సాప్ మెసేజెస్ నిరంతరం పరిశీలిస్తూ తక్షణం స్పందించాలన్నారు.

ఈ సమావేశంలో తహసిల్దార్ సురేష్ బాబు తో పాటు డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్, సీనియర్ రెవిన్యూ




అధికారి రామచంద్ర, సర్వేయర్ రమేష్, తిరుపతి అర్బన్ మండల విఆర్వోలు పాల్గొన్నారు. అర్బన్ ఎమ్మార్వో గా సురేష్‌బాబు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు.

# నిత్య యోగాతో వ్యక్తిత్వ వికాసం




**జనసముద్రం న్యూస్ ,జూన్ 21.కుప్పం :**

ప్రతినిత్యం యోగా సాధన చేయడం వల్ల వ్యక్తిత్వ వికాసాన్ని పొందవచ్చని బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజు తెలిపారు. కుప్పం డిగ్రీ కళాశాల వేదికగా గురువారంఅంతర్జాతీయయోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకులు ప్రాణాయామం చేయడం,యోగఆసనాలు వేయడం పై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram